



# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

కర్నూలు నంద్యాల

గురువారం | 22 మే 2025

పేజీలు 8


- కురుస్తున్న ముందస్తు వానలు
- తుంగభద్రకు జలకళ
- రైతులకు నదీజలాలు వరం
- ఖరీఫ్ సాగుకు సన్నద్ధం
- పత్తిపంట పై ఆసక్తి.. వాణిజ్య పంటలకు ఆజ్యం
- టిబి డ్యాంకు చేరుకుంటున్న నీరు


విత్తు వేస్తున్న మహిళాకూలీలు (ఫైల్‌ఫోటో)

## పంటలకు అదునుగా..
# వానలు పదునుగా..!!

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** కర్షకలోకానికి పంటలకు అదునుగా వానలు మురిపిస్తున్నాయి.. వానలు అనువుగా ముందుగానే పదును ఎక్కించాయి.. మూడు, నాలుగు రోజులుగాకురుస్తున్న వర్షాలకు భూములు తడిసిపోయి పదునుకు వచ్చాయి.. విత్తు సాగుకు రా రామ్మంటున్నాయి.. దీంతో అన్నదాత ఆనందానికి అవదుల్లేకుండా పోతున్నాయి.. 20 రోజుల ముందుగానే తొలకరి పలుకరింపు తొంగిచూడటంలో ఎక్కడ ఉన్న వాగులు, వంకలు పొంగిపోయి నదీ జలాలను నిండుకునేలా చేసాయి.. ఇక ముందుగానే ఖరీఫ్ పంటల బిజిలోకి రైతన్నలు దూసుకువస్తున్నారు. ఆశల పల్లకిలో ముందస్తు వానలకు విత్తుసాగుకూడా మొదలెట్టారు. నైరుతి రుతుపవనాలు ముందుగా ఆగమన అవుతాయని వాతావరణ శాఖ చెబుతూ వస్తుంది.. కానీ అవి ఇంకా అండమాన్ దీవులనుండి కేరళ తీరానికి చేరుకునేందుకు సమయం ఉంది.. జూన్ 8 నుండి మృగశిర కార్తె ఆరంభంకు ముందే ముందస్తు వానలు మురిపిస్తున్నాయి.. రోహిని కార్తె రోళ్లు పగిలే ఎండలు మిగతా 2లో


నాగులదిన్నె దగ్గర తుంగభద్ర నది జలకళ

## భారీ వర్షం..
# తుంగభద్రకు వరద

- మంత్రాలయం వద్ద 20 వేల క్యూసెక్కుల ప్రవాహం
- తడిచిముద్దయిన జిల్లా పశ్చిమ ప్రాంతం
- మామిడి పంటకు తీరని నష్టం


వరద నీటి ప్రవాహం పెరగడంతో సుంకేసుల బ్యారేజీని పరిశీలిస్తున్న సూపరింటెంట్ ఇంజనీర్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌బ్యూరో :** కర్నూలు జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత వర్షం దంచికొట్టింది. దీంతో తుంగభద్ర నదిలోకి ఒక్కసారిగా వరద నీరు వచ్చి చేరింది. మంత్రాలయం వద్ద తుంగభద్ర నదిలో 20వేల క్యూసెక్ల వరద నీరు ప్రవహిస్తోంది. సుంకేసుల రిజర్వాయర్‌కు 17,916 క్యూసెక్ల వరద వస్తోంది. తుంగభద్ర నదితో పాటు వక్కెర లాంటి చిన్నచిన్న వాగులు కూడా పొంగి పొర్లాయి. భారీ వర్షాల కారణంగా మామిడి పంటకు తీరని నష్టం వాటిల్లింది. వైశాఖ మాసంలో అదీ రోహిణి కార్తెలో ఎండలు మండాల్సిన సమయంలో భారీ వర్షాలు కురవడంతో వాతావరణం చల్లబడ్డా వాతావరణంలో ఈ మార్పులేమిటో అర్థం కాక రైతులు ఆందోళన చెందుతున్నారు. తుంగభద్ర నదికి వరదనీరు వచ్చి చేరడంతో కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతంలో తాగునీటి సమస్యకు కొంత పరిష్కారం దొరికినట్లయింది. వాతావరణ శాఖ అంచనాల మేరకు మరో నాలుగైదు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉండగా, నైరుతి రుతుపవనాల ప్రభావం కూడా జిల్లాపై త్వరగానే కనిపించనుందని చెబుతున్నారు. మిగతా 2లో

## హొళగుందలో జఠిలమవుతున్న
# మంచినీటి సమస్య

- స్టోరేజ్ ట్యాంకు నుండి సక్రమంగా అందని నీరు
- వారం దాటినా మంచినీరు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- నీటి ఎద్దడిని నివారించాలని ప్రజలు అధికారుల పై మండిపాటు


కడ్లేమాగి వద్ద ఉన్న మంచినీటి స్టోరేజ్ ట్యాంక్

**హొళగుంద,మేజర్‌న్యూస్ :** హొళగుందకు రెండు కిలో మీటర్ దూరంలో ఉన్న మంచినీటి స్టోరేజ్ ట్యాంక్ నుండి స్థానిక ఎంపిడిఒ కార్యాలయం వెనకభాగంలో ఉన్న వాటర్‌వర్క్స్ ఫిల్టర్ బెడ్‌కు సక్రమంగా నీటి సరఫరా కాకపోవడంతో గ్రామంలోని వీధుల వారిగా పంచాయితీ అధికారులు సమయానికి నీటిని అందించలేకపోతున్నారు. ప్రతి సారీ ఏదో కారణంగా స్టోరేజ్ ట్యాంక్ వద్ద సమస్య ఏర్పడడం పరిపాటిగా మారింది. దాంతో గ్రామంలో మంటీ నీటి సమస్య రోజూ రోజుకు ఇఠిలమవుతుంది. అందులో భాగంగా ప్రస్తుతం ఈదురు గాలులతో ఉరుముల మెరపులతో కూడిన వర్షాలు కురుస్తుండడంతో తరచుగా కరెంట్ పోవడం.. మిగతా 2లో

## అందరి జీవితాల్లో
# యోగా భాగం కావాలి

- కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా
- ఇండోర్ స్టేడియంలో యోగాంధ్ర కర్టెన్ రైజర్ కార్యక్రమాన్ని ప్రారంభించిన కర్నూలు కలెక్టర్
- యోగాసనాలను వేయించిన శిక్షకులు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** యోగా అందరి జీవితాల్లో భాగం కావాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా పేర్కొన్నారు. బుధవారం నగరంలోని ఇండోర్ స్టేడియంలో యోగాంధ్ర క్యాంపెయిన్‌కు శ్రీకారం చుడుతూ కర్టెన్ రైజర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మిగతా 2లో


యోగాసనం వేసిన కలెక్టర్



కరపత్రాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

## ఓం నమో..
# యోగాయనమః

- నెల రోజుల పాటు యోగాంధ్ర దినోత్సవం
- నిత్యం యోగా చేయండి..ఆరోగ్యంగా ఉండండి
- నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా


ఒంటికాలిపై యోగసనాలు వేస్తున్న కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** పూర్వం మహర్షులు రాబోయే కాలంలో జీవులు రోగాలబారిన పడతారని ముందుగానే భవిష్యత్తు కాలాన్ని దృష్టిలో పెట్టుకుని మానవ దేహానికి అవసరమైన ఎన్నో కఠినమైన ఆసనాలను గ్రంథాల్లో నిక్షిప్తం చేశారు. అయితే ఇందులో మానవ దేహానికి అవసరమైన కొన్ని ఆసనాలను, ప్రాణాయామంతో పాటు కొన్ని క్రియలను పతంజలిమహర్షి ప్రజలకు అందించారు. అయితే ఆధునికపోకడలు పెరిగిపోవడంతో యోసనాలు మరుగుపడిపోయాయి. ఎన్నో సంవత్సరాలు మరుగునపడిన అతి ప్రాచీన యోగాసనాలకు పూర్వ వైభవాన్ని నరేంద్ర మోదీ 11ఏళ్ళ క్రితం క్రితం అంతర్జాతీయ యోగా దినోత్సవంగా జూన్ 21వ తేదీని ప్రకటించారు. దీంతో యోగాసనాలకు ప్రతి సంవత్సరం జూన్ 21వ తేదీన యోగాడేను మిగతా 2లో

సూర్య

గురువారం | 22 మే 2025

# హొళగుందలో జఠిలమవుతున్న మంచినీటి సమస్య

(మొదటి పేజి తరువాయి)

ట్రాన్స్‌ఫార్మర్ రిఫేరి రావడం జరగుంది.ఆ కారణంగా గ్రామంలోని వీధుల వారిగా వారం,పది రోజు అయినా నీటి సరఫరా కాకపోవడంతో ప్రజలు మంచినీటికి ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు. అందులో భాగంగా బుధవారం స్టోరేజ్ ట్యాంక్ వద్ద ట్రాన్స్‌ఫార్మర్ రిఫేరి రావడంతో గ్రామ పంచాయితీ అధికారులు,విద్యుత్ లైన్‌మ్యాన్‌లు రిఫేరి పనిలో నిమగ్నులై ఉండగా గ్రామంలో నీటి సరఫరా నిలిచిపోయింది, దింతో ప్రజలు మంచినీటికి చాలా ఇబ్బందులు పడుతున్నారు.సోప్టరేజ్ ట్యాంక్‌లో సమస్య ఎదరుకాకుండా ఉండేందుకు సదరు కాంట్రాక్టర్,ఆర్‌డబ్ల్యూఎస్‌ అధికారులు ఎప్పటికప్పుడు ఎందుకు బాధ్యత వహించడంలేదని ప్రజలు విమర్శిస్తున్నారు.ట్యాంక్ నుండి గ్రామానికి సక్రమంగా నీటి సరఫరా కావడంలేదని ఇదివరకే ఆర్‌డబ్ల్యూఎస్‌ ఉన్నతాధికారులకు సమస్యను వివరించినా ఏమాత్రం ఫలితంలేదని విమర్శించారు.ట్యాంక్ నుండి హొళగుందతో పాటు ఇతర గ్రామాలకు నీటి సరఫరా చేస్తున్నారు గానీ సమయ పాలనను పాటించడంలేదు.హొళగుందలో వంతులు వారిగా వీధులకు వాటర్ మ్యాన్‌లు నీటిని సరఫరా చేస్తుంటే దాన్ని నిలుపుదల చేసి గ్రామాలకు అందిస్తున్నారని ప్రజలు మండి పడ్డారు.ఇష్టానుసారంగా నీటిని సరఫరా చేయడం వల్లా గ్రామంలో నీటి ఎద్దడి ఏర్పడుతుంది.హొళగుందలో గతంలో నాలుగు రోజులకోసారీ నీటిని అందించే వారని ప్రస్తుతం వారం దాటిని తరవాత నీటిని అందిస్తున్నారుని ప్రజలు చెప్పారు.హొళగుందలొ పెరుగుతున్నా జనాభ అనుగుణంగా పైపులు పెద్దవి వేయాలని అదనపు వాటర్ ట్యాంక్‌ను నిర్మించాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు. ఇప్పటికైనా గ్రామంలో నీటి ఎద్దడిని నివారించాలని ప్రజలు కోరుతున్నారు.



ట్యాంక్ వద్ద ట్రాన్స్‌పార్మర్‌ను మరమ్మత్తు చేస్తున్న దృశ్యం

ఇదిలా ఉండగా స్టోరేజ్ ట్యాంక్ వద్ద ట్రాన్స్‌ఫార్మర్ రిఫేరి ఉండడంతో నీటి సరఫరాకు అంతరాయం కలిగిందని అందుకు ప్రజలు సహకరించాల ని గ్రామ కార్యదర్శి రాజశేఖర్ సర్పంచ్ తనయుడు పంపాపతి ప్రజలకు తెలిపారు. రేపటి నుండి సక్రమంగా నీటి సరఫరా చేస్తామన్నారు.

# అందరి జీవితాల్లో యోగా భాగం కావాలి

(మొదటి పేజి తరువాయి)

ఈ కార్యక్రమంలో ప్రజలు, అధికారులు పాల్గొన్నారు. యోగా శిక్షకులచే యోగాసనాలు అభ్యాసం చేయించారు. జిల్లా కలెక్టర్, నగర మేయర్, ఎస్‌పి, అధికారులు యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి 69వ సమావేశంలో 2014సెప్టెంబరులో పిఎం నరేంద్రమోడీ జూన్ 21న అంతర్జాతీయ దినోత్సవం జరపాల్సిందిగా ప్రతిపాదించారని ఈ ప్రతిపాదనను 177దేశాలు ఆమోదించడం జరిగిందన్నారు. 2015 నుండి ప్రతి ఏటా జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. యోగా వల్ల ఆరోగ్యానికి కలిగే ప్రయోజనాలపై బుధవారం నుంచి నెలరోజుల పాటు విస్తృతంగా అవగాహన కల్పిస్తామన్నారు. జూన్ 21న వైజాగ్‌లో 5లక్షల మందితో జరిగే యోగా కార్యక్రమంలో ప్రధాని మోడీ, సిఎం చంద్రబాబులు పాల్గొంటారని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా రెండు కోట్ల మంది యోగా ప్రయోజనాలు పొందాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. ఈ నెల 21నుండి 27వరకు జిల్లా స్థాయిలో మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ ఉంటుందని, మే 28నుంచి జూన్ 3వరకు మండల స్థాయిలో, జూన్ 4నుంచి 16వరకు గ్రామ /వార్డు స్థాయిలోట్రైనర్లకు శిక్షణ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. మే 27న మాస్ ర్యాలీ, 28న మండల స్థాయిలో ప్రజా ప్రతినిధులు, అధికారులతో ఈవెంట్ నిర్వహించడం జరుగుతుందని, జూన్ 2న రంగోలి కాంపిటేషన్స్ నిర్వహించాలన్నారు. జూన్ 18,19తేదీల్లో పాఠశాలల్లో, కళాశాలల్లో, యూనివర్సిటీల్లో యోగాకు సంబంధించిన పాటల పోటీలు, యోగా పెయింటింగ్ పోటీలు, యోగా వ్యాసరచన పోటీలు నిర్వహించబడతాయన్నారు. నగర మేయర్ బివై రామయ్య మాట్లాడుతూ ఆరోగ్య భారతదేశం ఉండాలనే ఉద్దేశ్యంతో



యోగాసనాలు వేసిన అధికారులు

ప్రధాని మోడీ యోగా దినోత్సవ కార్యక్రమం నిర్వహించడం సంతోషదాయకమన్నారు. జీవనశైలిలో యోగా చాలా ముఖ్యమన్నారు. పాఠశాలల్లో కూడా యోగా క్లాస్‌ను ప్రారంభిస్తే బాగుంటుందని సూచించారు. యోగాలో పాల్గొనే వారు యాప్‌లో రిజిస్ట్రేషన్లు చేయించుకోవాలన్నారు. యోగా వల్ల మానసిక ఆరోగ్యం సాధ్యమవుతుందని, ఒత్తిడి తగ్గి ప్రశాంతత లభిస్తుందని జెసి పేర్కొన్నారు. అనంతరం కరపత్రాలు ఆవిష్కరించి పంపిణీ చేశారు. అంతకుముందు యోగాంధ్ర క్యాంపెయిన్‌లో భాగంగా నగరంలోని మోడల్ హై స్కూల్‌లో యోగా ఉత్సవాలకు సంబంధించిన బెలూన్‌ను కలెక్టర్, ఎస్పీ, జెసిలు ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, కెఎంంసి కమీషనర్ రవీంద్రబాబు, డిఆర్‌ఓ వెంకట నారాయణమ్మ, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, డిఎంహెచ్‌ఓ డా శాంతికళ, ఆయుష్ శాఖ డా. ప్రసాద్, యోగా అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి అవినాష్, యోగా శిక్షకులు మునిస్వామి, విజయ్ కుమార్, డా. ముంతాజ్ బేగం, గౌరీ, జిల్లా అధికారులు, అభ్యాసకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షం.. తుంగభద్రకు వరద

(మొదటి పేజి తరువాయి)

కర్నూలు జిల్లాలో గూడూరులో అత్యధిక వర్షపాతం నమోదు కాగా, ఆదోనిలో అత్యల్ప వర్షపాతం నమోదైంది. కర్నూలు అర్బన్‌తో పొలిస్తే కల్లూరులో వర్షపాతం ఎక్కువగా నమోదైంది. గూడూరులో 49.2 మిల్లీమీటర్లు, కోడుమూరులో 47.6, కల్లూరులో 38.6, హొళగుందలో 19.4, గోనెగండ్ల 16.4, సి.బెళగల్‌లో 13.4, కౌతాళంలో 12.6, ఓర్వకల్లులో 12.4, కృష్ణగిరిలో 11.6, ఆలూరులో 11.2, నందవరంలో 9.8, కర్నూలు రూరల్‌లో 8.8, వెల్దుర్తిలో 8.8, మంత్రాలయంలో 7.2, ఎమ్మిగనూరులో 5.2, కోసిగిలో 4.2, కర్నూలు అర్బన్‌లో 4.2,, పెద్దకడుబూరులో 2.2, మద్దికెరలో 2.2, పత్తికొండలో 1.2, ఆదోనిలో 0.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. కర్నాటకలోని తుంగభద్ర డ్యాంలోకి నీటి చేరిక లేకపోగా, దిగువన మాత్రం నదిలో వరద నీటి ప్రవాహం ఉంది. తుంగభద్ర నది కర్నూలు జిల్లాలోకి ప్రవహించే మేళిగనూరు వద్ద 21వేల క్యూసెక్‌ల ప్రవాహం ఉండగా, వేదవతి నదిలో కూడా వరద నీరు ప్రవహిస్తోంది. మంత్రాలయం వద్ద భారీ ప్రవాహం ఉన్నట్లు జలవనరులశాఖ తెలిపింది. 1.2 టిఎంసిల సామర్థ్యం ఉన్న సుంకేసుల బ్యారేజీలోకి 17,916 క్యూసెక్‌ల వరదనీరు చేరుతోంది. దీంతో జలవనరుల శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ బుధవారం సాయంత్రం రిజర్వాయర్‌ను పరిశీలించారు. ఎప్పటికప్పుడు నదిలో ప్రవాహాన్ని గమనిస్తున్నామని, అవసరమైతే గేట్లు ఎత్తి నదిలోకి నీటిని విడుదల చేస్తామని అధికారులు చెప్పారు. కర్నూలు నగరంలోనూ తుంగభద్ర, వక్కెర వాగుల్లో వరదనీరు చేరింది.

# పంటలకు అదునుగా .. వానలు పదునుగా ..!!

(మొదటి పేజి తరువాయి)

మంట కంటే రోజు కురుస్తున్న వర్షాలకు వాతావరణం చల్లబడింది.. నదులు జలకళతో నిండుకున్నాయి.. అన్నదాతలను ఆనంద పరుస్తున్నాయి.. కర్నూలు జిల్లా రైతాంగానికి కల్పతరువుగా జలజీవని అయిన తుంగభద్రమ్మ పరవళ్లు తొక్కడంతో నదీతీరం రైతన్నలు ఆనందంలో ఖరీఫ్ సాగుకు సన్నదం అవుతున్నారు. ముందుగా పత్తి పంటను సాగు చేసుకుంలే అనువుగా పంటలు దిగుబడులు వస్తాయనే గంపెడు అశతో అధికంగా రైతులు పత్తిపంటవైపుకు అడుగులేస్తున్నారు.ఇక వాణిజ్య పంటలను కూడా సాగు చేసుకుంటే అధికది గఉబడులతో కర్షకుని కష్టానికి ప్రతిఫలం అశించవచ్చు.. తుంగభద్ర జలాశయానికి కూడా ముందుగానే వర్షపునీరు వచ్చి చేరుతుండడం కూడ ఓ శుభపరిణామమే.. దాదాపు 3 టిఎంసిల నీరు ఈ నాలుగురోజుల్లో చేరుకున్నట్టు అదికారిక లెక్కలు తెలుపుతున్నాయి..దీంతో జిల్లాలో ముందుగానే సాగునీరు,తాగునీరు కష్టాలనులను అధిగమించి పాలకులు, అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఇక తుంగభద్ర నదీ తీరం వెంట ఖరీఫ్ సాగులో ముఖ్యంగా వరి పంటకు నారు వేసుకునేందుకు సన్నదం అవుతున్నారు. ఎమ్మిగనరు, ఆదోని, జిల్లా కేంద్రం కర్నూలు వరకు తుంగభధ్ర నదివెంటనే కాకుండా జిల్లా పశ్చిమ భాగంలో తాగునీరు, సాగునీరు పుష్కలంగా అందింది. మరీ ముందుగా కురుస్తున్న వానలతో ఈ ఏడాదికూడా పంటల సాగుకు డోకాలేదనే సూచనలు కనిపిస్తున్నాయని అన్నదాతలు మురిసిపోతున్నారు.

ఆర్.ఒ.సి.నెం.:315/2015/ఎ1

పురపాలక సంఘం, నంద్యాల

తేది:21.05.2025

వేలం ప్రకటన

ఇందుమూలముగా యావన్మంది పట్టణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా 2025-26 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించి నంద్యాల పురపాలక సంఘము అధీనం నందు గల డైలీ కూరగాయల మార్కెట్ గేట్స్ తేది:28-05-2025న ఉదయం: 11.00 గం॥ లకు పురపాలక సంఘ కార్యాలయం నందు బహిరంగ వేలం పాటలు నిర్వహించబడునని తెలియజేయడమైనది.

సదరు బహిరంగ వేలము యందు పాల్గొనదలచిన వారు ఇతర వివరముల కొరకు కార్యాలయం పని చేయు వేళల యందు రెవెన్యూ విభాగము నందు ఎ1 గుమస్తా గారిని సంప్రదించవలసినదిగాను మరియు పాటకు 3 రోజుల ముందుగా సాల్వెన్సీ సర్టిఫికేట్లు మరియు ఇతరములును కార్యాలయం నందు దాఖలు పరచవలసినదిగా కోరడమైనది.

కమీషనర్
నంద్యాల పురపాలక సంఘము

### తప్పులు ఉంటే అధికారుల
## దృష్టికి తీసుకురండి

**హోలహర్వి,మేజర్ న్యూస్** :రీ సర్వేలోఏవైనా తప్పులు ఉంటే రైతులు ఆయా గ్రామాల్లో నిర్వహించిన సభల ద్వారా రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకు రావాలని డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మి తెలిపారు. బుధవారం హోలహర్వి మండలంలో నిట్రవట్టి,హోలహర్వి గ్రామాల్లోసభ నిర్వహించారు.

# ఓం నమో..యోగాయనమః

(మొదటి పేజి తరువాయి)

నిర్వహిస్తున్నారు. అయితే ఈ ఏడాది మరింత విస్తృత పరిచేందుకు నెల రోజుల పాటు నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం పూనుకోవడంతో అన్ని రాష్ట్రాల్లో చేయాలని దిశానిర్దేశం చేశారు. దీంతో మే 21వ తేదీ నుంచి జూన్ 21వ తేదీ వరకు ప్రతిరోజు యోగాసనాలు వేయాలని రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర-2025 నిర్వహిస్తున్నది. ఇందులో భాగంగా బుధవారం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నంద్యాల జిల్లా యంత్రాంగం, ప్రజలు విస్తృతంగా పాలు పంచుకోవాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి పేర్కొన్నారు. పద్మావతినగర్‌లోని ఇండోర్ స్టేడియంలో 11వ అంతర్జాతీయ యోగా దినమాసోత్సవ ప్రారంభ వేడుకను జిల్లా కలెక్టర్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్, డిఆర్వో రామునాయక్, జిల్లా అధికారులు, వివిధ యోగా అసోసియేషన్ సభ్యులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ యోగాను రోజువారి దినచర్యలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం చేసుకోవడం వల్ల శారీరకంగా, మానసికంగా, ఉల్లాసంగా, జీవితంలో ఎలాంటి ఒత్తిళ్లు లేకుండా ఉండేందుకు యోగసాధన ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రధానమంత్రి యునైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీకి 2014లో ఇచ్చిన నివేదిక



యోగాసనాల్లో పాల్గొన్న కలెక్టర్ ,జేసీతో పాటు అధికారులు

ఆధారంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. సుమారు ప్రపంచంలో 170 దేశాల్లో ఈ యోగ దినోత్సవం జరుపుకుంటున్నామంటే ప్రాచీన భారతీయ యోగాకు ఎంత ప్రాధాన్యం ఉందో అర్థం చేసుకోవాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సూచనల మేరకు మే 21వ తేదీ నుంచి జూన్ 21వ తేదీ వరకు నెల రోజుల పాటు యోగాంధ్ర-2025 కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా మొదటి వారంలో జిల్లా , మున్సిపల్, మ ండల, గ్రామ స్థాయిలో యోగాలో తర్ఫీదు పొందిన వారిని రీసోర్స్ పర్సన్‌గా తీర్చిదిద్ది వారి ద్వారా ఈనెల 28వ తేదీ నుంచి




మాట్లాడుతున్న కలెక్టర్ రాజకుమారి

వారం రోజులు మండల, గ్రామస్థాయిలో యోగపై అవగాహన కల్పించి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. జూన్ 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి విశాఖపట్నంలో పాల్గొంటున్నారని ఈ కార్యక్రమంలో సుమారు 5లక్షల మంది హాజరయ్యే అవకాశం ఉంటుందన్నారు. యోగ సాధకులు కూడా యోగ గురువుల ద్వారా శిక్షణ పొంది ఆరోగ్యవంతులు కావాలన్నారు. యోగాంధ్ర వెబ్‌సైట్‌లో అందరిని నమోదు చేసేలా కృషి చేయాలని డిఆర్‌డిఎ, మెప్మా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రతి వార్డు నుంచి ఇద్దరిని, 4,5 వార్డుల నుంచి ఇద్దరికి శిక్షణ ఇవ్వాలని అందుకు తగిన షెడ్యూల్డ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లాలో 24 "ప ర్యా ట క" కేంద్రాలు ఉన్నాయని, ప్రతి పర్యాటక కేంద్రం, దేవాలయాల వద్ద దగ్గర వెయ్యి మందితో యోగా చేయించేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నా మ న్నా ర ు. జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్ మాట్లాడుతూ యోగా అనేది కేవలం ఒక వ్యాయామమే కాకుండా ప్రతి ఒక్కరికి జీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఆయుష్ జిల్లా అధికార డాక్టర్ యశోధర, డీఈఓ జనార్ధన్‌రెడ్డి, డ్వామా పిడి వెంకటసుబ్బయ్య, డిఎస్‌డిఓ రాజు, ఆయుష్ డాక్టర్లు, వివిధ శాఖల అధికారులు, క్రీడాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.



యోగసనాలు వేస్తున్న జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్, తదితరులు

## ఆధార్ సీడింగ్‌ను త్వరగా చేయించుకోండి



రాజశేఖర్ గ్రామ కార్యదర్శి

**హొళగుంద,మేజర్‌న్యూస్ :** ఆధార్ సీడింగ్‌ను త్వరగా చేయించుకోవాలని గ్రామ ప్రజలకు గ్రామ పంచాయితీ కార్యదర్శి రాజశేఖర్ తెలిపారు. పంచా యితీరాజ్ కమిషన్ ఆదేశాల మేరకు స్వర్ణ పంచాయితీ పోర్టల్ కోరకు ఆధార్ సీడింగ్ వందశాతం పూర్తీ చేయా లని చెప్పారన్నారు. కావునా గ్రామంలో ఉన్న ఇంటి యజమానులు గురవారం సాయంత్రంలోగ ఆధార్ సీడింగ్‌ను చెయించు కోవాలని తెలియజేశారు.

## సౌండ్ ప్రూఫ్ బేరా పరీక్ష గది ప్రారంభం



బేరా పరీక్ష గదిని ప్రారంభిస్తున్న డా. వెంకటేశ్వర్లు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఈఎన్‌టి ఓపి విభాగంలో సౌండ్ ప్రూఫ్ బేరా పరీక్ష గదిని బుధవారం ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.కె వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యశాలలో ఈఎన్‌టి ఓపి విభాగంలో వినికిడి లోపాన్ని గుర్తించే పరికరాలను సౌండ్ ప్రూఫ్ బేరా పరీక్ష గదికి అన్ని మరమత్తులు పూర్తి చేసి ప్రారంభించినట్లు తెలిపారు. బేరా పరీక్ష ద్వారా రోగులకు వినికిడి లోపాన్ని గుర్తించి, సమస్య తీవ్రత ఆధారంగా సర్జరీలు నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఆర్ఎంఓ డా. వెంకటేశ్వర రావు, ఈఎన్‌టి హెచ్ఓడి డా. వీరకుమార్, ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్స్ డా. శివ బాల నగాంజన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వేతనాలు విడుదల చేయకపోతే ఛలో విజయవాడ



ఆర్‌వైఎస్ఎస్ కార్యాలయం డీపీఎంకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించి ముందుకు నడిపిస్తున్న సిబ్బందికి 14 నెలల వేతనాలు వెంటనే విడుదల చేయాలని ఏపీ ప్రకృతి వ్యవసాయ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయుసి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం రమేష్‌బాబు డిమాండ్ చేశారు. వేతనాలు విడుదల చేయకపోతే ఛలో విజయవాడ కార్యక్రమానికి సిద్ధమని ఆయన హెచ్చరించారు. బుధవారం స్థానిక ఆర్‌వైఎస్ఎస్ కార్యాలయంలో డీపీఎంకు ఉద్యోగులతో కలిసి ఆయన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్‌బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో 14000 మంది పని చేసే ప్రకృతి వ్యవసాయ ఉద్యోగులకు 14 నెలల వేతనాలు ఇవ్వకుంటే వారి కుటుంబాలు ఏలా గడుస్తాయని ప్రశ్నించారు. పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే విడుదల చేయకపోతే ఆర్‌వైఎస్ఎస్ కార్యాలయం ఎదుట నిరాహార దీక్షకు సిద్ధమని అన్నారు. ప్రకృతి వ్యవసాయ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, పెన్షన్ సౌకర్యం కల్పించాలని, పీఎస్‌సీఎస్ఐ సౌకర్యం కల్పిస్తూ ఎస్ఆర్ పాలసీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. పై డిమాండ్లతో పాటు ఉద్యోగుల వేతనాలు వెంటనే విడుదల కాని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపట్టతామని, అవసరమైతే ఛలో విజయవాడకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసి పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు, ప్రకృతి వ్యవసాయ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## కంప్యూటర్ రంగానికి పునాదులు వేసింది రాజీవ్ గాంధీ



రాజీవ్‌గాంధీకి నివాళులర్పిస్తున్న నాయకులు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** భారతదేశంలో సమాచార వ్యవస్థను అభివృద్ధి చేయడానికి కంప్యూటర్ రంగానికి పునాదులు వేసింది భారత మాజీ ప్రధాని, భారతరత్న, స్వర్గీయ రాజీవ్ గాంధీ అని మాజీ ఎమ్మెల్సీ, జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షుడు ఎం సుధాకర్ బాబు అన్నారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా రాజీవ్‌గాంధీ చిత్రపటానికి, సి క్యాంపులోని కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుధాకర్ బాబు మాట్లాడుతూ భారతదేశం శాస్త్ర, సాంకేతిక రంగాలలో అభివృద్ధి చెందడానికి రాజీవ్‌గాంధీ కృషి మరువలేనిదన్నారు. 18సం॥లు నిండిన యువతకు ఓటు హక్కు కల్పించారని, కేంద్ర ప్రభుత్వ సంస్థలలో సాంకేతికత పెంచి మరింత విస్తృతంగా ప్రజలకు సేవలు సత్వరమే అందేలా కృషి చేశారని, దేశంలో పంచాయతీరాజ్ వ్యవస్థను తీసుకొచ్చి గ్రామాల రూపురేఖలు మార్చిన మహానుభావుడు రాజీవ్‌గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పిసిసి చీఫ్ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, డోన్ కాంగ్రెస్ నాయకులు వెంకట శివారెడ్డి, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు బతుకన్న, ఎస్‌సి సెల్ జిల్లా చైర్మన్ ఎస్సీ బజారన్న, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు ప్రమీళ, వెంకటసుజాత, ఐఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో మరణించిన బాధితులకు రూ.లక్ష పరిహారం

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది దేవస్థానంలోని పాత నాగనంది సదనం గదులను కూల్చి వేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు పైకప్పు కూలిన సంఘటనలో మృతి చెందిన ప్రమాద బాధిత కుటుంబాలకు ఒక్కోక్కరికి రూ.లక్షల పరిహారాన్ని అందజేశారు. బుధవారం దేవస్థానం కార్యాలయంలో ఈవో శ్రీనివాసరెడ్డి బాధిత కుటుంబాల కుటుంబ సభ్యులకు లక్ష రూపాయల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ దేవాదాయ శాఖ కమీషనర్ ఆదేశాల మేరకు నాగనంది సదనం కూల్చి వేస్తున్న సమయంలో ప్రమాదం జరగగా గుత్తి వెంకటరాముడు, తాటిపర్తి వెంకటేశ్వర్లు మృతి చెందడం జరిగిందని అన్నారు. ఆ కుటుంబాలకు ఒక్కోక్కరికి రూ.లక్ష ప్రకారం పరిహారం దేవాలయం తరుపున అందజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో మధు, ఆలయ ఇన్‌స్పెక్టర్ సుబ్బారెడ్డిలు పాల్గొన్నారు.



బాధిత కుటుంబాలకు చెక్కులను అందజేస్తున్న ఈవో

## జీలుగ విత్తనాల కోసం రిజిస్ట్రేషన్ చేసుకోండి

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :**

కోవెలకుంట్ల మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో జీలుగ విత్తనాల కోసం రైతులు తప్పని సరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మండల వ్యవసాయా ధికారి నిరంజన్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం సబ్సిడీతో కేజీ రూ.61.50తో ఎకరాకు 10 కేజీల చొప్పున గరిష్టంగా 5 ఎకరాలకు 50 కేజీలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. మండలంలో వరి వేసే రైతులు తప్పని సరిగా జీలుగ విత్తనాలను కొనుగోలు చేసి పచ్చి రొట్టె ఎరువుగా సాగు చేసి భూమిని సారవంతం చేసుకోవాలని ఆయన కోరారు.

## క్రమశిక్షణతో కూడిన విద్యతో ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చు



**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్ :** క్రమశిక్షణతో కూడిన విద్యతో విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని వ్యక్తిత్వ వికాస నిపుణులు రాజారామ్ కొల్లే అన్నారు. నగరంలోని స్థానిక శ్రీలక్ష్మి హైస్కూల్‌లో పినాక ప్రజా సాధికార ట్రస్టు మరియు ఐఆర్ఎస్ అధికారి బి యాదగిరి, అమీలియో హాస్పిటల్ అధినేత డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ ఆధ్వర్యంలో ఆర్‌విపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాయలసీమ రవికుమార్ నిర్వహణలో విద్యార్థిని, విద్యార్థులు స్పోకెన్ ఇంగ్లీష్, ఇంటర్వ్యూ స్కిల్స్, పర్సనాలిటీ డెవలప్‌మెంట్ (గ్రూప్స్, సివిల్స్, గైడెన్స్ కోర్సుకై పినాక ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి చెన్నై నుండి విచ్చేసిన వ్యక్తిత్వ వికాస నిపుణులు రాజారామ్ కొల్లే రెండ్రోజుల శిక్షణ తరగతులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్వ్యూలను ఎలా ఎదుర్కొనాలనే అంశాలపై ఐఆర్ఎస్ అధికారి బి యాదగిరి, డాక్టర్ లక్ష్మీ ప్రసాద్‌లు మొదలు పెట్టిన శిక్షణ తరగతులను విద్యార్థిని, విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సునీతా రోజ్, స్వర్ణ సంజన్న, జాయిస్, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలను నివారిద్దాం....
## బాలల జీవితాలను కాపాడుకుందాం



సమావేశంలో మాట్లాడుతున్న బాలల సంరక్షణ అధికారి కె.శ్రీనివాస్

**ప్యాపిలి, మేజర్‌న్యూస్:** బాల్య వివాహాలను నివారించి, చిన్నతనంలో ఉన్న బాలల జీవితాలను కాపాడుకుందామని బాలల సంరక్షణ అధికారి కె.శ్రీనివాస్, ఎంపిడిఓ ఏ.శ్రీనివాసరావు, తహశీల్దార్ భారతిలు అన్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ శ్రీనివాసరావు అధ్యక్షతన బుధవారం ఎంపిడిఓ కార్యాలయంలో మండల స్థాయి బాల్య వివాహాల నిర్మూలనపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా బాలల సంరక్షణ అధికారి కె.శ్రీనివాస్ హాజరైయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం చట్టరిత్యా నేరమని, అందుకు ప్రోత్సహించిన వారు కూడా శిక్షార్హులని, వారికి బాల్య వివాహాల నిషేద చట్టం 2006 ప్రకారం రూల్స్ 2023 ప్రకారం శిక్షార్హులేనన్నారు. వివాహాలు చేయాలంటే ఆడపిల్లలకు తప్పనిసరిగా వయస్సు 18 సంవత్సరాలు నిండి ఉండాలని, అబ్బాయిలకు 21 సంవత్సరాల వయస్సు ఉండాలని, ఈ లోపు వయస్సు తక్కువ ఉన్న వారికి వివాహాలు చేస్తే అవి బాల్య వివాహాల కిందకే వస్తాయన్నారు. బాల్య వివాహాలు చేయడం వలన అనేక రకాల ఆరోగ్య సమస్యలు వస్తాయని, నిరక్షరాస్యులైన మహిళలకు, 8 నుండి 10వ తరగతి మధ్య చదువు ఆపేసిన పిల్లల తల్లిదండ్రులు బాల్య వివాహాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ సమావేశంలో సచివాలయ మహిళా సంరక్షణ కార్యదర్శులు, పంచాయితీ సెక్రటరీలు, రెవెన్యూ సెక్రటరీలు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శకుంతల, దైవకృపమ్మ, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జలమయమైన ఆర్టీసీ బస్టాండ్

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :**

కోవెలకుంట్లలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణం మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి జలమయమైంది. బస్టాండ్ తగ్గ ప్రాంతంలో ఉండటం వలన వర్షపు నీరు బస్టాండ్‌లో చేరడంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇన్, అవుట్ గేట్లల్లో నీరు ఎక్కువగా నిలిచి ఉండటంతో బస్టాండ్‌లోకి వెళ్ళే ప్రయాణీకులకు తీవ్ర అసౌకర్యం ఏర్పడింది. నీరు పోయేందుకు వీలు లేకపోవడం వల్ల చిన్నపాటి వర్షం వచ్చినా బస్టాండ్‌లో నీరు నిలిచి ఉండటంతో ప్రయాణీకులకు అవస్థలు తప్పడం లేదు. గత కొంత కాలం నుంచి ఈ సమస్య ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రయాణీకులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బస్టాండ్‌లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## ఘనంగా వేసవి ఓరియంటేషన్ ప్రోగ్రాం



వేసవి శిక్షణ తరగతుల్లో పాల్గొన్న విద్యార్థులు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** జిల్లా కేంద్ర గ్రంధాలయం నందు బుధవారం వేసవి విజ్ఞాన తరగతులు ఘనంగా జరిగాయని డిప్యూటీ లైబ్రేరియన్ పెద్దక్క తెలిపారు. ముందుగా ఉదయం 8గంటలకు పుస్తక పఠనం, 8.30గంటలకు ఎం నాగరాజు విశ్రాంత ప్రధానాచార్యులు చరిత్ర జనరల్ నాలెడ్జ్‌కు సంబంధించిన విషయాలను విద్యార్థులకు వివరించారు. అనంతరం హాసినిమెడిటేషన్‌తరగతులనుచెప్పారు. కథలు, పాటలు నేర్పించారు.

# సమస్యలు ఎక్కువ – అధికారులు తక్కువ

- సంకనాకిపోతున్న సచివాలయాలు
- సచివాలయాలకు దిక్కెవరు..?
- ప్రజలకు తప్పని కష్టాలు
- తెరుచుకోని కొన్ని సచివాలయాలు




11గంటలైనా విధులకు హాజరుకాని 4వ సచివాలయం అధికారులు

**కోసిగి మేజర్ న్యూస్:** కోసిగి మండలంలో సచివాలయాల పరిస్థితి అద్వానంగా అడిగేనాథుడులేక సచివాలయాలు అన్నీ సంకనాకిపోతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. కోసిగి మండలంలో దాదాపుగా ప్రతి గ్రామంలో సచివాలయాలు ఉన్నా.. అవి ఎప్పుడు తెరుచుకుంటాయో.. ఎప్పుడు మూసు కుంటాయో.. తెలియని పరిస్థితి ఉంది. అప్పటి వైకాపా ప్రభుత్వం సచివాలయాలు అధికారులతోను, ప్రజలతోను కళకళలాడుతుండేదని ప్రజలు చర్చించు కుంటున్నారు. అయితే ప్రభుత్వం కొత్త రేషన్‌కార్డులు, కార్డుల్లో చేర్పుచుకోవడం వంటివి అమలుచేయడంతో పెద్దెత్తున సచివాలయాలకు ప్రజలు పరుగులు తీస్తున్నారు. ఎంతో ఆశతో వస్తున్న ప్రజలకు సచివాలయాలలో అధి కారులు లేకపోవడంతో నిరాశతో వెనుతిరిగి పోతున్నారు. యే వార్డుకు సంబంధించిన సచివాలయం, యే సచివాల యానికి వెళ్ళాలో అని తెలియని పరిస్థితుల్లో, అయోమయం లో ప్రజలు కొట్టుమిట్టాడుతున్నారు. ఒకవేళ సచివాలయా లకు వస్తే ఒక్క అధికారి ఉండడంతో ఒక్కసారిగా ఆ అధికారిపై ప్రజలు చేరుకోవడంతో విధులు నిర్వహించ కుండా ఆ అధికారి సెలవులపై వెళ్ళిపోతున్నారు. దీనితో సమస్యలు ఎక్కువవుతన్నాయి. అధికారులు మాత్రం తక్కువవుతున్నారు అనే పరిస్థితి కోసిగి మండల సచివా లయాలలో కనిపిస్తుంది. అప్పటి ప్రభుత్వంలో వాలంటీరు వ్యవస్థద్వారా ప్రజలకు ఇంటికి వెళ్ళి సేవలు అందించడం జరిగింది. అయితే ప్రజలు కార్యాలయాలు చుట్టూ తిరుగుతూ ఎమి చేయాలో తెలియక, యే సచివాలయాలకు వెళ్ళాలో తెలియక ఆందోళన పడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు కోసిగి మండలంలోని సచివాలయాలలో సిబ్బందిని ఏర్పాటుచేయాలని ప్రజలు కోరుతున్నారు.



1వ సచివాలయంలో గుమికూడిన జనం

# యోగాంధ్రలో ప్రజలందరినీ భాగస్వామ్యం చేయండి

## – సచివాలయ సిబ్బందితో కమీషనర్ రవీంద్రబాబు



మాట్లాడుతున్న కమీషనర్ రవీంద్రబాబు

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమంపై ప్రజల్లో చైతన్యం కలిగించి మాసోత్సవ కార్యక్రమాల్లో భాగస్వామ్యం అయ్యేలా చూడాలని నగరపాలక కమీషనర్ యస్ రవీంద్రబాబు సచివాలయ కార్యదర్శులను ఆదేశించారు. బుధవారం స్థానిక ఎస్‌బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ మందిరంలో అడ్మిన్, అమినిటీస్, ప్లానింగ్, శానిటేషన్ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ మే 21నుంచి జూన్ 21వ తేదీ వరకు యోగా ప్రాముఖ్యతను విస్తృత ప్రచారం ద్వారా ప్రజల్లో చైతన్యం కలిగించాలని, 40శాతం మంది ప్రజలు యోగాంధ్రలో భాగస్వామ్యం అయ్యేలా చూడాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన యోగాంధ్ర యాప్‌లో సుముఖంగా ఉన్న వారి వివరాలను నమోదు చేయాలని, వచ్చే నెల 21న కర్నూలులో జరుగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవానికి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలి వచ్చేలా చర్యలు చేపట్టాలని కమీషనర్ ఆదేశించారు. అనంతరం మాసోత్సవ కార్యచరణను వివరించారు.

**ఆస్తి పన్ను మదింపు పక్కాగా చేపట్టండి :** రాష్ట్రవ్యాప్తంగా నగర/పట్టణాల్లో కొంతమంది యజమానులు అధునాతన భవనాలు కట్టినా, పాత ఇంటి బిల్లులు ఇంకా జనరేట్ అవుతున్నందున వాటిని పునఃపరిశీలన ద్వారా సరి చేయాలని కమీషనర్ సచివాలయ సిబ్బందికి ఆదేశించారు. కొత్తగా భవనాలు నిర్మించినా, మొదటి అంతస్తు వరకు పన్ను వేసి రెండు, మూడు అంతస్తులకు పన్నులు లేకపోవడం, కాలనీలకు పన్నులు వేయకపోవడం, డాక్యుమెంట్లు సరిగ్గా లేవని పన్నులు వేయకపోవడం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని క్షుణ్ణంగా పునః పరిశీలించాలని సూచించారు. అలాగే ట్యాబ్ కనెక్షన్‌లను సైతం పరిశీలించాలని, ఏవైనా కారణాలతో కొళాయి చార్జీలు విధించకపోయి ఉంటే తక్షణమే చార్జీలు వేయాలని పేర్కొన్నారు. జూన్ 15వరకు ఈ సర్వే పూర్తి చేయాలన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో అదనపు కమీషనర్ ఆర్జీవి కృష్ణ, ఆర్ఓ జునైద్, సూపరింటెండెంట్ వాజిద్, ఆర్ఐలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా గ్రామ దేవతల తిరుణాల

## – ప్రముఖుల హాజరు



ఎమ్మెల్యేను సత్కరిస్తున్న కర్రా కుటుంబ సభ్యులు

**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** మండలంలోని పెద్దమ్మనూరు, కొండుపల్లె గ్రామాల్లో గ్రామ దేవతలైన అంకాలమ్మ, చౌడేశ్వరి మాత, గంగా మాత తిరునాల కార్యక్రమాలు సోమవారం నుంచి అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. బుధవారం యాదవుల బోనాలు, రాత్రికి గంగ వేసం కార్యక్రమాన్ని నిర్వహించారు. 22వ తేదీ గురువారం ఆవుల పందేరం మొత్తుట, మద్దిమాను నరుకుట, 23వ తేదీ శుక్రవారం దీవెన బండారు ఇచ్చే కార్యక్రమంతో తిరునాల పూర్తి అవుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా 22వ తేదీన న్యాకేటగిరి వృషభరాజముల బండలాగుడు పోటీలను ఏర్పాటు చేస్తున్నారు. మొదటి బహుమతి రూ.80 వేలు, రెండవ బహుమతి రూ.65 వేలు, 23వ తేదీన నాలుగు పండ్ల విభాగంలో పోటీలు ఉంటాయని అన్నారు. ఇందులో మొదటి బహుమతి రూ.50 వేలు ఉంటుందని అన్నారు. పోటీలో పాల్గొనే ఆసక్తి గల వృషభ రాజముల యజమానులు రూ.1000 చెల్లించి రసీదు తీసుకోవాలని అన్నారు. తిరునాల సందర్భంగా బుధవారం గ్రామానికి చేరుకున్న స్థానిక ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ, మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్‌రెడ్డి, వైసీపీ నాయకులు భూమా కిషోర్‌రెడ్డి, జనసేన నాయకులు ఇరిగెల రాంపుల్లారెడ్డి, వారి సోదరులు విశ్వనాథ్‌రెడ్డి, సూర్యనారాయణరెడ్డి, తేదేపా మండల కన్వీనర్ బోరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ బుడ్డా చంద్రమోహన్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు కస్సాని పుణ్య లక్ష్మిదేవి, తదితరులు పాల్గొని గ్రామ దేవతలకు పూజలు నిర్వహించారు.



గంగులకు ఆహ్వానం పలుకుతున్న జడ్పీటీసీ



ఇరిగెలను ఆహ్వానిస్తున్న నాయకులు



సాగునీటి సంఘం మాజీ ప్రెసిడెంట్ గంగిరెడ్డితో మాట్లాడుతున్న కిషోర్‌రెడ్డి

# టిడిపి కార్యకర్తలే నాకు బలం..

- పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యే కేఈ.శ్యాంకుమార్
- వెల్దుర్తిలో మినీ మహానాడు విజయవంతం
- కడపలో జరిగే మహానాడుకు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలి : ఎమ్మెల్యే కేఈ.శ్యాంకుమార్



మినీ మహానాడు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కేఈ.శ్యాంకుమార్, టిడిపి నేతలు

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్ః** ప్రతి టిడిపి కార్యకర్త సైనికుల్లా పనిచేసి పత్తికొండ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేశారని పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యే కేఈ.శ్యాంకుమార్ అన్నారు. మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు బుధవారం మినీ మహానాడు సమావేశానికి ముఖ్య అతిధులుగా మాజీ మంత్రివర్యులు కేఈ.ప్రభాకర్, కర్నూలు ఎంపి బస్తిపాడు నాగరాజు, కర్నూలు జిల్లా టిడిపి అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి, పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యే కేఈ.శ్యాంకుమార్ ఆదేశాల మేరకు జిల్లా టిడిపి నాయకులు బొమ్మిరెడ్డిపల్లె సుబ్బరాయుడు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభ వేదికకు టిడిపి నాయకులు చేరుకొని దివంగత నేత నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఇటీవల పాకిస్తాన్ జరిపిన కాల్పులలో అమరుడైన మురళీనాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఈ.శ్యాంకుమార్ మాట్లాడుతూ కూటమిప్రభుత్వం ఏర్పడిన వెంటనే పత్తికొండ నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజి కాల్వలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలకు హామీలను తూచా తప్పకుండా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు. పత్తికొండ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్‌ల ద్వారా 400 మెగావాట్ల సోలార్ ప్లాంటును మంజూరు చేయించడం జరిగిందన్నారు. గత ఐదేళ్ళ వైయస్‌ఆర్‌సిపి ప్రభుత్వంలో గ్రామాలకు ఏమైనా అభివృద్ధి చేశారంటే సచివాలయాలు కట్టినాము, మరొకటి కట్టినాము అంటున్నారని, కాని ఎందుకు ఉపయోగపడని సచివాలయాలు కట్టారే తప్పా ఆ సచివాలయాలలో కుక్కలకు, పందులకు అవాసాలుగా మారాయని ఎద్దేవ చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, ఎంపిటిసి, ఎంపిపి, జడ్పిటిసి స్థానాలను ఐక్యమత్యంగా ఉండి గెలుపు సాధించుకోవాలన్నారు. వెల్దుర్తిలో మినీ మహానాడు విజయవంతం చేసేందుకు ప్రతి టిడిపి కార్యకర్తకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. కడపలో జరిగే మహానాడు కార్యక్రమానికి పత్తికొండ నియోజకవర్గం తరపున భారీ ఎత్తున టిడిపి నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఐదు మండలాల నుండి వచ్చిన టిడిపి కార్యకర్తలకు నీటి వసతితోపాటు భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు సాంబశివారెడ్డి, తుగ్గలి నాగేంద్ర, ఎల్ఈ.జ్ఞానేశ్వర్‌గౌడ్, నర్సింగ్ కాంతారెడ్డి, టిడిపి మండల అధ్యక్షుడు టి.బలరాంగౌడ్, బొమ్మన రమాకాంత్‌రెడ్డి, తెలుగు యువత అధ్యక్షులు సుధాకర్‌గౌడ్, రామళ్ళకోట రామకృష్ణఆచారి, తుగ్గలి, మద్దికెర, పత్తికొండ, క్రిష్ణగిరి మండలాలకు చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# పట్టా భూములకు 'ఇనామ్' గందరగోళం



- జిల్లా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలంటున్న రైతులు
- సమస్య పరిష్కారం కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలంటున్న జిల్లా రైతులు

**బండి ఆత్మకూరు రూరల్,మేజర్ న్యూస్ :** పట్టా భూ ములకు ఆన్లైన్ నందు ఇనాం భూములు నమోదు కావడంతో నంద్యాల జిల్లా రైతులు కార్యాలయల చుట్టూ తిరగలేక నానా అవస్థలు పడుతున్నారు. రెవెన్యూ అధికారులు ఆర్ఎస్ఆర్ లలో భూముల యజమానులుగా పేర్లు ఉంటాయి కానీ కొనడానికి అమ్మడానికి వీలు లేకుండా ఆన్లైన్ అడంగల్ నందు సర్వీస్ ఇనాం/ ఇనాం భూములుగా నమోదు కావ దంతో రైతుల బాధలు వర్ణనాతీతంగా మారింది. పిల్లల భవిష్యత్తు చదువుల కోసం, పెళ్లిళ్లకు ఇతర కుటుంబ అవసరాలతో పాటు వైద్యానికి తమ భూములను అమ్ముకోలేక బాధితులు పడుతున్న అవస్థలు అన్ని ఇన్ని కావు ఈ భూములపై బ్యాంకు లో రుణాలు ఇవ్వడానికి కూడా ముందుకు రావడం లేదు. అమ్ముకుందామంటే రిజిస్ట్రేషన్ చేయడానికి వీలు లేకుండా పోయిందని పలువురు రైతులు వాపోతున్నారు. ఇనామ్ భూములు మొత్తం నిషేధిత జాబితా 22ఏ(సీ) పరిధిలోకి వెళ్లాయి. దీంతో అప్పటి నుంచి భూముల క్రయవిక్ర యాలకు ఆటం కం ఏర్పడింది. లక్షలాది రూపా యలు వెచ్చించి వాటిని కొనుగోలు చేసిన వారు అమ్ముకునే అవకా శం లేక ఇప్పుడు ఇబ్బందులు పడుతున్నారు. నిషేధిత జాబితాలో ఉండటంతో వాటిని సగం ధరకు కూడా కొనటం లేదని ఆవేదన గా చెబుతున్నారు. వృత్తి పనులు చేసే వారికి గతంలో సర్వీస్ ఇనాం భూము లు కేటాయించారు. లబ్ధిదా రులు ఆ భూములను సా గు చేసుకోవడం తప్ప వాటిపై వారికి ఎలాంటి హ క్కులు లేవు. గత ప్రభుత్వంలో ఫ్రీ హోల్డ్ చేసి రిజిస్ట్రేషన్లు జరపడంతో కూటమి ప్రభుత్వం వాటి విచారణ పేరుతో ఎలాంటి క్రయావిక్రయాలు జరగ కుండా నిషేధిత జాబితాలలో ఉంచడంతో తమ భూములు అన్ని సక్రమంగా ఉన్న రైతుల భూములు సమస్యలుగానే మిగిలిపోయాయి. గతంలో జరిగిన రీ సర్వే ద్వారా ఇనాము భూముల సమస్యలు అధికమ య్యాయని, పరి సర్వే చివరి దశలో ఆర్ఎస్ఆర్ ప్రకారం రైతుల వివరాలు నమోదయి ఉన్న భూమి స్వభావం మాత్రం ఇనాములుగా నమోదవడంతో రైతుల బాధలు వివరించడానికి అర్థం కాని పరిస్థితి ఏర్పడింది.

**స్పెషల్ డ్రైవ్ లు ఏర్పాటు చేయండి :**

ఫ్రీ హోల్డ్ లో లేని పట్టా భూములకు జిల్లా ఉన్నత అధికారులు సత్వరమే చర్యలు తీసుకొని స్పెషల్ డ్రైవ్ లు నిర్వ హించాలని జిల్లా రైతులు కోరుతు న్నారు. అడంగల్ కాలమ్ (6) నందు ఉన్న భూము లకు మాత్రమే మండల తహసిల్దార్ పరిష్కరిస్తున్నాం ని, భూమి స్వభావం కాలం నందు ఇనాముగా నమోదు ఉన్న పట్టా భూములను పరిష్కరించడానికి కేవలం జిల్లా అధికారులకు మాత్రమే అవకాశం ఉన్నందున అలాంటి రైతు సమస్యలను పరిష్కరించు కోవడానికి జిల్లావ్యాప్తంగా మండలాలలో స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించి తమ సమస్యలు పరిష్కరించా లని రైతులు కోరుతున్నారు. కార్యాలయాల చుట్టూ తిరగలేకపోతున్నామని, వీఆర్వోలను రీ సర్వే డ్యూటీలు వేయడంతో వారు మండల కార్యాలయా లకు ఎప్పుడు వస్తున్నారో ఎప్పుడు వెళ్తున్నారో అర్థం కాని పరిస్థితి ఏర్పడిందని, స్పెషల్ డ్రైవ్ పేరుతో పట్టా భూములు ఆన్లైన్ నందు ఇనాముగా నమోదయ్ ఉన్న రైతుల నుండి అర్జీలు తీసుకొని పరిష్కరించాలని జిల్లా రైతులు కోరుతున్నారు.



## మస్జిద్‌ల నూతన కమిటీ నియామక పత్రాల పంపిణీ



మస్జిద్‌ల నూతన కమిటీ నియామక పత్రాలను అందజేస్తున్న మంత్రి

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** నంద్యాల చౌక్ మస్జిద్ అధ్యక్షులుగా మనియార్ అర్షద్ అహమ్మద్, కార్యదర్శిగా జాఫర్, లతీఫియా మస్జిద్ అధ్యక్షులుగా జాహెద్ హుసేన్, కార్య దర్శిగా ఎస్ఐ అడ్వకేట్ ఖలీల్ ఎన్నికయ్యారు. ఈసందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ మస్జిద్‌ల కేవలం ఆధ్యాత్మిక కేంద్రాలే కాక, సామాజిక ఏకతా, సేవా స్ఫూర్తికి ప్రతీకలుగా నిలవాలని కోరారు. నూతనంగా ఏర్పడిన కమిటీ ద్వారా చౌక్, లతీఫియా మస్జిద్‌లలో ప్రజల కొరకు మౌళిక వసతులు కల్పించి స్ఫూర్తిదాయకమైన మార్గదర్శక కేంద్రాలుగా ఎదగాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ముస్లిం మైనారిటీల అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తామని మతపరమైన విద్యా, ఆర్థిక రంగాల్లో పురోగతికి పూర్తి మద్దతును అందిస్తామని హామీ ఇచ్చారు. నూతన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మినీ మహానాడులో పాల్గొనండి

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :**



టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి వీరభద్రుడు

మినీ మహానాడుకు తరలి రావాలని తెలుగుదేశం పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి శీలం వీరభద్రుడు తెలిపారు. నంద్యాలలోని మార్కెట్ యార్డులో గురువారం జరిగే మినీ మహానాడుకు తేదేపా నాయకులు, కార్యకర్తలు, ఎన్‌టీఆర్ అభిమానులు తరలి వచ్చి జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మోమిన్ రసూల్, సయ్యద్, రమణ, బాషా, గోవింద్, పాల్గొన్నారు.

## హడలెత్తిస్తున్న కుక్కలు

### – భయభ్రాంతులవుతున్న ప్రజలు

### – పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం

**సంజామలమేజర్,న్యూస్:** సంజామల మండల పరిధిలో ముదిగేడు గ్రామంలో ఊరకుక్కలు దారిన వెల్లే వారిని దాడులు చేయడం, మోటారు సైకిల్‌పై వెల్లే వాహనదారుల వెంట పరిగెత్తి కరవడానికి ప్రయత్నం చేస్తున్నాయి. ఈ సమయంలో మోటారు సైకిపై వెల్లే వ్యక్తు లు భయపడి అతివేగంగా వెళ్లడం వల్ల ప్రమాదాల బారినపడే అవకా శాలు ఉన్నాయి. చిన్నారులు, వృద్ధులపై దాడి చేసి తీవ్ర గాయాలు చేయడం చేస్తున్నాయి. కుక్కలు కరవడం వలన కొందరు రేబిస్ వ్యాధి బారిన పడుతున్నారు. రాత్రి సమయాలలో విపరీతంగా అరవడమే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు నిద్ర లేకుండా చేస్తున్నాయి. రోడ్లపైకి ఒకేసారి పదుల సంఖ్యలో ఊరకుక్కలు రావడం వలన ప్రయాణికులు, వాహనదారులు, బాటసారులు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు. పంచాయితీ అధికారులు కుక్కల నివారణ చర్యలు తీసుకోవాలని లేదంటే ఏ గ్రామంలో చూసిన కుక్కల సంఖ్యలో గణనీ యంగా పెరిగింది. ఉన్నతాధికారులు స్పందించి వెంటనే ఆయా గ్రామాల్లో ఊరకుక్కల బెడద లేకుండా చేయాలని ముదిగేడు గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## సూక్ష్మ పరిశ్రమల స్థాపనకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** సూక్ష్మ పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫ రెన్స్‌హాలులో జిల్లా పారిశ్రామిక, ఎగుమతి ప్రమోషన్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ నిర్వహించారు. సమావేశంలో పరిశ్రమల శాఖ జీఎం జవహర్‌బాబు, ఎల్‌డిఎం రవీందర్‌కుమార్, నందిమిల్క్ మేనేజింగ్ డైరెక్టర్ రామలింగారెడ్డి, ఎస్సీ, ఎస్టీ చాంబర్ ఆఫ్ కా మర్స్ అధ్యక్షులు రామహేంద్రనాథ్, అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ సూక్ష్మ పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు సింగిల్ డెస్క్ పోర్టల్‌లో వచ్చే దరఖాస్తులను నిర్ణీత కాల వ్యవధిలోగా అనుమతులు మంజూరు చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా ఇప్పటి వరకు 124దరఖాస్తులు



వీడియో కాన్ఫరెన్స్ హాలులో సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాజకుమారి

రాగా అందులో 103 దరఖాస్తులకు అప్రూవ్ చేయ డం జరిగిందని ఇంకా పెండింగ్‌లో ఉన్న 21 దరఖా స్తులను కూడా ఆమోదం తెలిపేందుకు అవసరమైన పత్రాలను పొంది అనుమతులు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. 66 దరఖాస్తుల లోటుపాట్లను పరిశీలించి చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సీ ఎస్టీ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ పరిశ్రమల రాష్ట్ర అధ్యక్షులు రాజమహేంద్రనాథ్ మాట్లాడుతూ విశ్వకర్మ పథకంపై శిక్షణ పొందిన అభ్యర్థులకు లక్ష రూపాయలు అప్లై చేసుకున్న అభ్యర్థులకు సివిల్ ఆధారితంగా కాకుండా రుణాలు మంజూరు చేయాలని కలెక్టర్‌ను కోరారు.

**చెరువులకు మరమ్మతులు, పునరుద్ధరణ పనులు చేపట్టండి :** జిల్లాలో ఉన్న చిన్న నీటిపారుదల చెరువులకు మరమ్మతులు, పునరుద్ధరణ పనులు చేపట్టేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిన్న నీటిపారుదల చెరువులకు మరమ్మతులు, పునరుద్ధరణ పనులు చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం 2005 లో ఆర్ఆర్ఆర్ స్కీంను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈస్కీం ద్వారా రాష్ట్ర నిధుల నుంచి 40 శాతం ఖర్చు చేస్తే 60శాతం నిధులు కేంద్రం నుంచి నిధులు మంజూరవుతాయన్నారు.

## రాబోయేది రాజన్న రాజ్యమే..

- టిడిపి అధికారంలో ఉంటే హత్యారాజకీయాలకు ఆజ్యం పోసినట్టే....
- నారాయణరెడ్డి హత్య కేసులో నిందితులకు తగిన శిక్ష పడింది...
- ఫ్యాక్షన్‌కు ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలి....
- పత్తికొండ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ
- ఘనంగా చెరుకులపాడు నారాయణరెడ్డి, సాంబశివుడు వర్ధంతి వేడుకలు





మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్:** 2029 ఎన్నికలలో రాష్ట్రంలో మరోసారి వైయస్ఆర్‌పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, మరోసారి రాజన్న రాజ్యాన్ని ప్రజలు చూడబోతున్నారని పత్తికొండ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ అన్నారు. చెరుకులపాడు నారాయణరెడ్డి, సాంబశివుడుల వర్ధంతిలను పురస్కరించుకొని బుధవారం మండల పరిధిలోని చెరుకులపాడు గ్రామంలోని చెరుకులపాడు నారాయణరెడ్డి సమాధికి భార్య మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ, కుమారుడు కంగాటి రామ్మోహన్‌రెడ్డి, సోదరుడు వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రదీప్‌కుమార్‌రెడ్డి, క్రిష్ణగిరి ఎంపిపి వెంకటరామిరెడ్డి, కుటుంబ సభ్యులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న ప్రతిసారి ఫ్యాక్షన్‌కు ఆజ్యం పోస్తూ, హత్యారాజకీయాలకు ఆదర్శంగా నిలుస్తూనే ఉందన్నారు. అందులో భాగంగానే నా భర్త చెరుకులపాడు నారాయణరెడ్డిని సైతం సైతం తెలుగుదేశం పార్టీ హయాంలోనే హత్య చేశారన్నారు. నేడు హత్యకు పాల్పడిన నిందితులకు న్యాయస్థానం జీవితకాల జైలు శిక్ష విధించడంపై ప్రతి ఒక్కరు ఫ్యాక్షన్‌కు దూరం గా ఉండేందుకు దారితీస్తుందన్నారు. అయితే అధికారంలోని ఉన్న నాయకులు చెప్పె చెప్పుడు మాటలకు ఉద్రేక్తులై హత్యలకు పాల్పడితే ఇలాంటి శిక్ష తప్ప దన్నారు. కావున ఏ నాయకుడు ఏది చెప్పినా ఉద్రేకంలో హత్యలు చేయకూడద ని, కుటుంబాలతో సంతోషంగా జీవించాలని ఆమె కోరారు. అలాగే నారాయణ రెడ్డి హత్యకు ప్రేరేపించిన వారు కూడా ప్రస్తుతం న్యాయస్థానం నుండి తప్పించు కోవచ్చు గాని, పైన భగవంతుడు వేసే శిక్ష నుండి తప్పించుకునే అవకాశమే లేదని, అలాంటి వారు కూడా త్వరలోనే సరైన శిక్ష అనుభవిస్తారన్నారు. అలాగే పత్తికొండ నియోజకవర్గంలోని గ్రామాల్లో త్రాగునీటి సమస్యను పరిష్కరించి, మౌళిక వసతులు కల్పించేందుకు చెరుకులపాడు నారాయణరెడ్డి చేసిన కృషిని ఆమె గుర్తుచేశారు. ప్రజలలో ఆయనపై ఉన్న అభిమానమే 2019లో తనను ఎమ్మెల్యేగా గెలిపించడం జరిగిందన్నారు. బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, పత్తికొండ నియోజకవర్గం వైయస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు, కీశే. చెరుకులపాడు నారాయణరెడ్డి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దొంగతనం కేసులో నిందితులు అరెస్టు



**పెద్దకడుబూరు,మేజర్‌న్యూస్ :** పెద్దకడుబూరు మండల పోలీసు స్టేషన్ పరిధిలోని ముచ్చిగేరి గ్రామంలో గత వారం క్రితం జరిగిన దొంగతనం జరిగిన కేసులో అదే గ్రామానికి చెందిన ముగ్గురు నిందితులైన బోయ ఉరుకుంద, సూగూరు హరికృష్ణ , బోయ నరసింహులను బుధవారం ముచ్చిగేరి గ్రామానికి సమీపంలో ఉన్న సమాచారం తెలుసుకున్న పెద్దకడుబూరు ఎస్ఐ నిరంజన్ కుమార్ రెడ్డి. పోలీసు సిబ్బంది వారిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి 24గ్రాములు బంగారం. 24తులాలు వెండి ఆభరణాలు.రూ 51వేలు నగదును రికవరీ చేయడం జరిగిందని ఎస్ఐ నిరంజన్ కుమార్ రెడ్డి విలేకరులకు తెలిపారు. అలాగే నిందితులను కోర్టులో హాజరు పరచడం జరిగిందని తెలిపారు.

# శృంగేరి శ్రీ శారదా పీఠాధిపతి కి ఘన స్వాగతం

**ఆళ్లగడ్డ,మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణంలోని గాయత్రి మాత ఆలయానికి బుధవారం సాయంత్రం శృంగేరి శ్రీ శారద పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి తీర్థ స్వాములు ఆళ్లగడ్డ కు చేరుకున్నారు. ఈ సందర్భంగా వేద పండితులు దక్షిణామూర్తి ఆధ్వర్యంలో పీఠాధిపతికి పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో కొలువుదిరిన శ్రీ గాయత్రీ మాత అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో శృంగేరి శ్రీ శారద పీఠాధిపతులు భక్తులకు అనుగ్రహ బాసనం చేశారు. అలాగే శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంక్షేమ సంఘం నాయకులు కృష్ణమూర్తి, నాగమోహన్రావు, కరణం శ్రీనివాసరావు కిరణ్,సుబ్బారావు, ప్రసాదరావు తదితర బ్రాహ్మణ సంక్షేమ సంఘం నాయకులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



విధు శేఖర భారతి తీర్థ మహాస్వామి కి స్వాగతం పలుకుతున్న దృశ్యం

# ఉరుములు,మెరుపులతో కూడిన భారీ వర్షం

**-విద్యుత్ స్తంభాల ఇన్సులేటర్లు దెబ్బతిన్న వైనం**

**-పాములపాడులో 8 గంటల విద్యుత్ సరఫరాకు అంతరాయం**

**పాములపాడు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో బుధవారం పిడుగు పడింది. అనుకోకుండా కురిసిన వర్షంలో భారీ శబ్దాలతో ఉరుములు ఉరిమాయి. ఈ క్రమంలో పిడుగుపాటుకు ఏపీ మోడల్ స్కూల్ పరిసర ప్రాంతాలలోని సాలె ఈరన్న అనే రైతు పొలంలోని వేప చెట్టు కొమ్మ కాండం పై బెరడు ఊడిపోయింది. ఇది తెలిసిన ప్రజలు భారీగా తరలి వెళ్లి చెట్టును తిలకించారు. అలాగే గ్రామంలోని గొయ్యి గుంతల ప్రాంతంలో తెలుగు గంగ నుంచి 33 కెవి లైన్ ఎనిమిది స్తంభాలపై ఉన్న ఇన్సులేటర్లు దెబ్బతిన్నాయి. దీంతో విద్యుత్ సరఫరా 8 గంటల పాటు నిలిచిపోయింది ట్రాన్స్కో సిబ్బంది హుటా హుటిన సంఘటన స్థలాన్ని చేరుకొని దెబ్బతిన్న ఇన్సులేటర్ స్థానంలో కొత్తవి అమర్చి విద్యుత్ సరఫరా కొనసాగించారు.ఈ పిడుగు ఊరికి ఆనుకుని ఉన్న ప్రాంతంలో పడడంతో ప్రజలు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు.ఆ సమయంలో పొలాలలో మనుషులు జంతువులు ఎవరు లేకపోవడంతో ఎలాంటి ప్రాణాపాయం సంభవించలేదని ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

## గృహాలను నిర్మించుకున్న వారందరికీ వెంటనే బిల్లు చెల్లించండి



**తుగ్గలి,మేజర్ న్యూస్ :** ప్రభుత్వం మంజూరైన గృహాలను త్వరితగతిన పోస్ట్ చేయాలని గృహ నిర్మాణ సంస్థ జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ చిరంజీవి అన్నారు. శనివారము మండల కేంద్రమైన తుగ్గలి ఎంపీడీవో కార్యాలయంలో మండల స్థాయి అధికారులకు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చిరంజీవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రజలకు అందే విధంగా చూడాలన్నారు. ముఖ్యంగా గృహ నిర్మాణాల పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విశ్వమ్మోహన్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఏఈ లు పాల్గొన్నారు.

# బీజామృతంతో విత్తన శుద్ధి



**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** బీజామృతంతో విత్తన శుద్ధి చేసుకువాలని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సూచించారు.మండల వ్యవసయాధికారి జి. మల్లేష్ కుమార్ ఆదేశాల మేరకు ఖరీఫ్ సీజన్‌లో విత్తనాలు నాటే రైతులు బీజామృతంతో విత్తన శుద్ధి చేసుకువాలని అందుకు అవగాహనా కల్పించాలని సూచించారు. అందులో భాగంగా బుధవారం మండల పరిధిలోని కంబదహాల్ గ్రామంలో బీజామృతంతో విత్తన శుద్ధి పై రైతులకు అవగాహన కల్పించారు. బీజామృతం తయారీ విధానం,అందుకు అవసరమైన పదార్థాలు గురించి రైతులకు వివరించారు. పత్తి, కందులు వీత్తుకునే రైతులు బీజామృతంతో విత్తనశుద్ధి ద్వారా కలిగే ఉపయోగాలు విత్తనాన్ని చీమలు, మిడతలు, కిటకాలు ఆశించవని తెలిపారు. బీజామృతాన్ని రైతులకు ఉచితంగా అందిస్తామని ఈఅవకాశాన్ని గ్రామ రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎల్-2శేఖర్, ఎల్-3పరుశరాముడు,కంబదహాల్ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ పథకంలో ఫారంఫండ్ నిర్మాణాలు చెపట్టాలి

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి.బెళగల్ మండలంలో ఉపాధి హామీ పథకం ద్వారా ఫారంఫండ్ నిర్మాణాలు చేపట్టాలని ఉపాధి టిఏ,ఎఫ్ఏలకు వీసి రంగస్వామి సూచించారు. బుధవారం మండలంలో ఏర్పాటు చేసిన రీవ్యూ సమావేశంలో అయన మాట్లాడుతూ మండలంలో ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల తోటల పెంపకం చెప్పటేలా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఫారం ఫండ్ నిర్మాణాలు చెప్పట్టాలని జిల్లా అధికారుల ఆదేశాల నేపథ్యంలో అందుకు చర్యలు తీసుకోవాలని ఫారం ఫండ్ నిర్మాణాలు వేగవంతం చేయాలనీ సూచించారు. మాస్టర్ లో డమ్మీ(బినామీ) పేర్లు నమోదు చేస్తూ వేతనాలు పొందుతున్న వారిపై చర్యలు తీసుకుంటామని దీనిపై అధికారులు వద్ద సమాచారం ఉందని అందుకు టిఏలు వీటిపై దృష్టి పెట్టి చర్యలు తీసుకువాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వీసి. రంగస్వామి,టిఏలు, ఎఫ్ లు తదితరులు పాల్గొన్నారు.



ప్రత్యేక సమావేశంలో మాట్లాడుతున్న విసి. రంగస్వామి

# వసుధా ఫౌండేషన్ వారి సేవలు అద్భుతం - బి.సి ఇందిరమ్మ

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం అధ్యక్షులు ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్య ఆధ్వర్యంలో వెంకట రామరాజు ఆర్థిక సహకారంతో బి.సి ఇందిరమ్మ చేతులమీదుగా 12మంది అనారోగ్యంతో బాధపడుతున్న వారికి దాదాపు రూ. 1లక్ష రూపాయల చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఇందిరమ్మ మాట్లాడుతూ మంతెన వెంకట రామరాజు మన ప్రాంతం వారు కాకపోయినా దాదాపు 12 సంవత్సరాల నుంచి ఇంతటి గొప్ప సేవా కార్యక్రమాలు చేస్తున్నటువంటి వసుధా ఫౌండేషన్ వారికి మరియు టంగుటూరు శీనయ్య అభినందనలు తెలియజేశారు. అలాగే గతంలో ఎంతో మంది విద్యార్థినీ విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించడం జరిగిందని తెలిపారు. ప్రపంచ ఆర్య వైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్య మాట్లాడుతూ గతంలో కూడా వసుధా ఫౌండేషన్ ద్వార ప్రతి సంవత్సరం 40వేల పుస్తకాలు నియోజకవర్గంలోని స్కూళ్లకు దాదాపు ఇవ్వడం జరిగిందని అలాగే కరోనా కష్టకాలంలో దాదాపు 10మందికి ఒక్కొక్కరికి రూ.10 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బనగానపల్లె సి.ఐ ప్రవీన్ కుమార్ , రూరల్ మంజునాథ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ మంతెన వెంకటరామరాజు వారి ఆర్థిక సహకారంతో ఇంతటి గొప్ప సేవా కార్యక్రమం చేస్తున్నటువంటి టంగుటూరి శీనయ్య చేస్తున్న సేవలను కొనియాడారు. రాబోయే కాలంలో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని ఈ ప్రాంత ప్రజలందరూ కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని లబ్ది పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీచర్ నాగరాజు, గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మల్లారెడ్డి, కోడి నాగేష్ బాబు, ఆర్యవైశ్య జిల్లా ఉపాధ్యక్షులు భరతుడు , నాగేంద్ర రెడ్డి, యనకండ్ల ఖాదర్, మీరాపురం భాస్కర్ రెడ్డి, యాగంటి ఆలయ ఛైర్మెన్ మౌళీశ్వర రెడ్డి, బనగానపల్లె ఉప సర్పంచ్ బురానుద్దీన్, ఖాసీం బాబు, హోటల్ హైదర్, జోలాపురం హరి, శేఖర్ రాంబాబు, హరీష్ తదితరులు పాల్గొని ఇంతటి సేవా కార్యక్రమాలు చేస్తున్నటు వంటి టంగుటూరి శీనయ్యను ఘనంగా సత్కరించారు.



చెక్కులను అందజేస్తున్న బి.సి ఇందిరమ్మ

# నాటు సారా నిర్మూలన కై నవోదయ 2.0..!

**- నాటుసారా తయారీ కేంద్రాలపై దాడులు**

**- 300 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం**

**- 10 లీటర్ల నాటు సారా సీజ్**

**నందికొట్కూరు రూరల్ మేజర్ న్యూస్ :** నాటుసారా నిర్మూలనకై రాష్ట్ర ప్రభుత్వం నవోదయ 2.0 అనే కార్యక్రమం ప్రవేశపెట్టిందని నందికొట్కూరు, ఆత్మకూరు ఎక్సైజ్ సిఐలు ఎస్ ఆర్ నాయక్ మరియు కిషోర్ కుమార్, నంద్యాల జిల్లా టాస్క్ ఫోర్స్ సీఐ దాస్ తెలిపారు. బుధవారం కర్నూలు ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీదేవి ఆదేశాల మేరకు, నంద్యాల జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి ఎస్ రవికుమార్ సూచనల మేరకు, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ వి.రాముడు ఆధ్వర్యంలో నందికొట్కూరు పట్టణంలోని నీలిషికారి కాలనీలో జరిపిన దాడులలో నంద్యాల డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ సి.ఐ లక్షణ దాసు టీం.నందికొట్కూరు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ సి.ఐ రామాంజనేయులు, ఎస్.ఐ జఫ్రుళ్ల టీం ఆత్మకూరు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ సి.ఐ కిషోర్ కుమార్, ఎస్.ఐ జగదీష్ టీం, మూకుమ్మడిగా జరిపిన దాడులలో 300 లీటర్ల నాటుసారా తయారీకి సిద్ధం చేసిన బెల్లము ఊట ధ్వంసం చేసి,10లీటర్ల నాటుసారా సీజ్ చేసి, ఇద్దరు వ్యక్తులను షికారి మీనాక్షి(26), షికారి గంగ(21) లను అరెస్ట్ చేయడం జరిగింది అనితెలిపారు.అనంతరం నీలిషికారి కాలనీ వాసులకు నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా అవగాహన కల్పించారు.



దాడులు నిర్వహిస్తున్న ఎక్సైజ్ పోలీసులు

### 18సం॥లు నిండిన యువత

# ఓటు నమోదు చేసుకోవాలి



మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ నవ్య

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** 18సం॥లు నిండిన యువత ఓటు నమోదు చేసుకునేలా చూడాలని పాణ్యం పొలిటికల్ పార్టీ ప్రతినిధులకు జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో పాణ్యం నియోజకవర్గ పొలిటికల్ పార్టీ ప్రతినిధులతో జాయింట్ కలెక్టర్ నవ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18సం॥లు నిండిన యువతను మరియు ట్రాన్స్ జెండర్స్‌ను గుర్తించి ఫామ్-6 ద్వారా ఓటు నమోదు చేసుకునేలా చూడాలన్నారు. ఇప్పటివరకు పాణ్యం నియోజకవర్గంలో 1177డూప్లికేట్ ఓట్లను గుర్తించి తొలగించడం జరిగిందన్నారు. దాదాపు 500నూతన ఓటర్లను నమోదు చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో 1200ఓట్లు దాటి ఉన్న పోలింగ్ స్టేషన్లను గుర్తించి అదనంగా ఉన్న ఓటర్లను ఫారం-8 ద్వారా ఇతర పోలింగ్ స్టేషన్లకు బదిలీ చేయడం జరుగుతుందన్నారు. వివాహం చేసుకొని వెళ్లిన మహిళలు, ఉద్యోగ రీత్య ఇతర ప్రాంతాలకు వెళ్లినవారు, వలసలు వెళ్లిన వారు తమ ఓటును బదిలీ చేసుకోవచ్చన్నారు. పొలిటికల్ పార్టీ ప్రతినిధులు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో బిఎల్‌ఓలు సక్రమంగా విధులు నిర్వహించేలా చూడాలని, బిఎల్‌ఓలు క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లు వెరిఫికేషన్ జరిపి డూప్లికేట్ ఓట్లను తొలగించేలా చర్యలు తీసుకోవాలని జెసిని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మంజునాథ్, బిఎస్‌పి నాయకులు రామశేషయ్య, బిజెపి నాయకులు నాగరాజు, సిపిఎం, ఐఎన్‌సి నాయకులు రామకృష్ణ, రజాక్ వల్లి, కల్లూరు, పాణ్యం తహశీల్దార్‌లు ఆంజనేయులు, నరేంద్రనాథ్ రెడ్డి, గడివేముల తహశీల్దార్ వెంకటరమణ, ఓర్వకల్లు డిటి రాజేష్, ఎలక్షన్ డిటీ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

### అండగా మండల పొదుపు లక్ష్మీ

# ఐక్య సంఘం

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని నన్నూరు గ్రామానికి చెందిన కటిక మౌలాబి కుటుంబానికి మార్గదర్శి బంగారు కుటుంబం మండల పొదుపు లక్ష్మి అండగా నిలిచింది. కటిక మౌలాబి ఆరోగ్యం బాగోలేక ప్రతినెల రూ.2వేల దాకా ఖర్చు అవుతుందని చెప్పడంతో మండల సమాఖ్య బాధ్యత తీసుకుని ఆమె కూతురికి మందుల ఖర్చుకు సంవత్సరానికి అయ్యే ఖర్చును రూ.24వేలు గౌరవ సలహాదారులు విజయ భారతి, మండల సమాఖ్య అధ్యక్షులు రత్నమ్మల చేతుల మీదుగా అందచేశారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం, సిసిలు, విఓఏలు తదితరులు పాల్గొన్నారు.




నగదును అందచేస్తున్న దృశ్యం

# రేషన్ వాహనాల రద్దుపై డీలర్లు హర్షం

**- సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్యే బీవీ చిత్రపటాలకు పాలాభిషేకం**

**ఎమ్మిగనూరు అర్బన్, మేజర్ న్యూస్:** రేషన్ (యండియు) వాహనాలను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయడం పట్ల ఎమ్మిగనూరు రేషన్ డీలర్లు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం ఎమ్మినూరు పట్టణంలోని డీలర్ల సంఘం ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, పౌరసరఫరాల శాఖమంత్రి నాదెండ్ల మనోహర్, స్థానిక ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వరరెడ్డి చిత్రపటాలకు వారు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మిగనూరు రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు మహబూబ్ బాషా మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వం రేషన్ డీలర్ల వ్యవస్థను సర్వ నాశనం చేసి కేవలం స్టాక్ పాయింట్ గా పెట్టిందన్నారు. డోర్ డెలివరీ పేరుతో అనాలోచితంగా తెచ్చిన రేషన్ వాహనాల వల్ల ఆర్థిక భారంతో పాటు అనేక సమస్యలు ఆనాడు తెచ్చి పెట్టిందన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రేషన్ వాహనాలను రద్దు చేసినందుకు వారు కృతజ్ఞతలు తెలిపారు. పాత పద్ధతి విధానంపై, డీలర్ల వ్యవస్థపై



సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, మంత్రి మనోహర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న డీలర్లు

సీఎం చంద్రబాబు నమ్మకం ఉంచినందుకు ధన్యవాదాలు తెలిపారు. జూన్ 1వ తేదీ నుండి రేషన్ దుకాణాల వద్దే బియ్యం పంపిణీ చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు సాజిదుల్లా, నాగూర్ బాషా, ఈరన్న, రాబన్, రాకీబ్, తాయాప్ప, శేఖర్, పాల్గొన్నారు.

# డిజి లక్ష్మీ – కమాస్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోండి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** డిజి లక్ష్మి – కమాస్ సెంటర్‌ను ఏర్పాటు చేసుకునేందుకు ఆత్మ కూరు మున్సిపాలిటి నుంచి అవకాశం కల్పించడం జరుగుతుందని, పొదుపు సంఘాల మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి పొందాలని మున్సిపల్ కమీషనర్ రమేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ మాట్లాడుతూ కేంద్ర ఈ –శ్రమ కార్డు ద్వారా సామాజిక భద్రతతో పాటు వివిధ సంక్షేమ పథకాలను నమోదు చేసేందుకు సిఎస్‌సి ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. డిజి– కమాస్ సెంటర్ లాగిన్ పొదుపు సంఘాల మహిళలకు ఇవ్వాల్సిందిగా ఆదేశించడం జరిగిందన్నారు. సిఎస్‌సి లాగిన్ పొందేందుకు పొదుపు మహిళలు స్వయ సహాయక సంఘం సభ్యురాలై ఉండి 3 సంవత్సరాలు అయి ఉండాలి, వయస్సు 21 నుంచి 40 సంవత్సరాలు కలిగి ఉండి, ఆత్మకూరు మున్సిపాలిటిలోనే నివసిస్తు ఉండి కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉండాలన్నారు. అలాగే ఈ డిజి లక్ష్మి సిఎస్‌సి కియోస్కలను ఏర్పాటు చేయడానికి వారు సెప్ లేదా ముద్రకింద రూ. 2 లక్షల రుణం తీసుకోవడానికి సిద్ధంగా ఉండాలన్నారు. సబ్సీడీ ఏమి ఉండదని, రుణ ఆధారిత స్వీయ ఉపాధి నమూన మాత్రమేనని అన్నారు. ఈ సదవకాశాన్ని పొదుపు మహిళలు సద్వినియోగం చేసుకోవాలని, వివరాలకు మెప్మా కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

# 24న ఆలయ భూముల కౌలు వేలం -ఈ ఓ బాల చెంచన్న

**దొర్నిపాడు,మేజర్‌న్యూస్ :**

మండలపరిధిలోని చాకరాజువేముల గ్రామంలో ఈ నెల, 24వ తేదీన గ్రామంలో వెలసిన శ్రీ గౌరీ భోగేశ్వర స్వామి, శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవస్థానములకు చెందిన భూములను బహిరంగ కౌలు వేలం నిర్వహించడం జరుగుతుంది అని ఈ ఓ బాల చెంచన్న తెలిపారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, శ్రీ గౌరీ బోగేశ్వర స్వామి దేవస్థానం సంబంధించి మొత్తం. 40,ఎకరములు మరియు, శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవస్థానం సంబందించిన మొత్తం. 44-14ఎకరములకు బహిరంగ కౌలు వేలం నిర్వహించడం జరుగుతుంది అని ఆయన అన్నారు, వేలం పాట దేవదాయ ధర్మదాయ శాఖ చట్టం 30/87మేర నిర్వహించడం జరుగుతుంది అని వేలంపాటలో పాల్గొనేవారు వేలం ప్రారంభనికి ముందు ప్రతి పాటదారుడు రూ, 5000-00,డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలని సదరు భూములు 1సంవ అనగా 2025-2026వరకు కౌలుకు సవాలు పెట్టబడును అని సదరు భూములు కౌలు మంజూరు దేవదాయ శాఖ అధికారుల మంజూరుకు లోబడి ఉంటాయని పాట పూర్తి అయిన వెంటనే హెచ్చు పాటదారుడి డిపాజిట్ తప్ప మిగతావారి డిపాజిట్ వాపసు ఇవ్వబడును అని పాతపూర్తి అయిన వెంటనే హెచ్చు పాటదారుడి డిపాజిట్టు మొత్తమును ముని గుత్తగా చెల్లించి రసీదు పొందవలెను అని అట్లు చెల్లించని ఏ డల ఎటువంటి నోటీసులు నిమిత్తం లేకుండా సదరు పాటను రద్దు పరచి డిపాజిట్టు మొత్తమును అపరాధం క్రింద దేవస్థానం జమ కట్టుకొని తిరిగి వేలం వేయబడును అని ఏ కారణం తెలుపక పాటను వాయిదా వేయుటకు గాని రద్దు చేయుటకుగాని దేవస్థానం కార్యనిర్వహణ అధికారికి అధికారం కలదని దేవస్థానం కు పాత బకాయిలు ఉన్నవారుకాని వారి వారసులు కుటుంబ సభ్యులు గాని దేవస్థానం పై దావలు వేసినవారు గాని పాటలో పాల్గొనరాదని పాటదారుడు భూములు పరిశీలించుకొని భూముల విస్తీర్ణం మున్నగు విషయం లో తగాదా చేయరాదని అతివృష్టి అనవృష్టి కలుగు నష్టాలకు దేవస్థానం బాధ్యత వహించదని %స్త్రశీఎం అశీ%, 426రెవిన్యూ (ఎండోమెంట్ -1)తేదీ, 9-11-2015ప్రకారం హిందూమతస్థులు తప్ప అన్యమతస్థులు వేలంలో పాల్గొనరాదని పై షరతులు అంగీకరించి సమ్మతించినవారే వేలంపాటలో పాల్గొనాలని అయన తెలిపారు వేలంపాట దేవస్థానముల ఆవరణములో దేవదాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో ఉదయం10గంటలకు నిర్వహించడం జరుగుతుందిఅయన తెలిపారు.

## రోడ్డు పైనే వర్షపు నీరు..వాహన రాకపోకలకు అంతరాయం



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** జిల్లాలో గత నాలుగైదు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాల వల్ల వర్షపు నీరు రోడ్లపైకి చేరాయి దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ముఖ్యంగా మండల కేంద్రమైన పెద్దకడుబూరు గ్రామంలో పోలీసుస్టేషన్ కు వెళ్ళే ప్రధాన రహదారిపై వర్షం నీరు నిల్వ ఉండటం వలన వాహన దారులతోపాటు పాదచారులు కూడా అనేక ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు తెల్పుతున్నారు. అలాగే ఈ దారి గుండా పాదచారులు. వైద్య. విద్యార్థులు. పోలీసు సిబ్బంది రోడ్డు పై వెళ్ళలన్న ప్రజలు అనేక అష్టకష్టాలు పడుతుతూ మురుగు గుంటను దాటి పోవాల్సి ఉందని చెప్పారు. ఇప్పటికైనా గ్రామ పంచాయతీ అధికారులు స్పందించి రోడ్డు పై ఉన్న మురుగు నీరును తొల గించాలని అంతేకాకుండా మురుగు నీరు నిల్వ ఉన్న గుంతను మట్టితో పూడ్చి వేయాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు.

## ఇంగ్లీష్ పరీక్షకు 28మంది డుమ్మా..

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి.బెళగల్ మండలంలో నిర్వహిస్తున్న పదవతరగతి సప్లమెంటరీ ఇంగీష్ పరీక్షకు28మంది విద్యార్థులు గైర్హాజరయారు.మండలంలో రెండు పరీక్ష కేంద్రాల లో పరీక్షలు నిర్వహిస్తుండగా జడ్పీహెచ్ పరీక్ష కేంద్రంలో86మంది విద్యార్థులకు అనుమ తి ఉండగా74మంది హాజరు కాగా12మంది గై హాజరైయారు.మరో సెంటర్ ఏపీ మోడల్ స్కూల్ పరీక్ష కేంద్రంలో 70మందికి గాను 54మంది విద్యార్థులు హాజరు కాగా 16మంది గైర్హాజరైయారని మండలం మొత్తంలో156మంది విద్యార్థులకుగాను128 మంది విద్యార్థు లు హాజరుకాగా 28మంది విద్యార్థులు గై హాజరైయారని పరీక్ష నిర్వాహకులు తెలిపారు.

## జిల్లా ఎస్పీ ఆకస్మీక తనిఖీలు

**జొన్నగిరి,తుగ్గలి పోలీస్ స్టేషన్‌లను తనిఖీ చేసిన ఎస్పీ విక్రాంత్ పాటిల్**




**తుగ్గలి,మేజర్ న్యూస్ :** కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పటేల్ బుధవారము తుగ్గలి మం డలంలోని జొన్నగిరి పోలీస్ స్టేషన్ను, మండల కేంద్రమైన తుగ్గలి పోలీస్ స్టేషన్ ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదులు, కేసుల వివ రాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. జొన్నగిరి పోలీస్ స్టేషన్ పైకి ఎక్కి స్టేషన్ను పరిశీలించారు. అదే విదంగా మండల కేంద్రమైన తుగ్గలిలో ఉన్న పాత పోలీస్ స్టేషన్ను, పాత క్వార్టర్స్‌లను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ డిఎస్పి వెంకటరామయ్య, పత్తికొండ రూరల్ సబ్ ఇన్స్పెక్టర్‌పులిశేఖర్, జొన్నగిరిఎస్సైమల్లికార్జున, తుగ్గలి ఎస్సై కృష్ణమూర్తి పాల్గొన్నారు.

## బైక్ చోరీ చేసిన గుర్తు తెలియని వ్యక్తులు

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్:** కొలిమిగుండ్ల మండలంలోని కల్వటాల గ్రామానికి చెందిన వంకదార చంద్రశేఖర్ తండ్రి ప్రభాకర్ అను వ్యక్తి తన ఇంటి వద్ద పెట్టుకున్న మోటార్ సైకిల్ నెంబరు ఎపీ39ఎస్‌హెచ్4289 అను వాహనం గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించుకొని పోయారని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొలిమిగుండ్ల ఎస్.ఐ గోపాల్ కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## బైక్‌పై నుంచి పడి మహిళ మృతి

**బనగానపల్లెరూరల్‌మేజర్,న్యూస్:** బైక్‌పై నుంచి ప్రమాదవశాత్తు జారిపడి మహిళ మృతి చెందిన సంఘటన బనగానపల్లె మండల పరిధిలోని ఇల్లూరు కొత్తపేట గ్రామం వద్ద చోటుచేసుకుంది. పలుకూరు గ్రామానికి చెందిన బోయ మహాలక్ష్మి బైక్‌పై వస్తుండగా ప్రమాదవశాత్తు జారిపడటంతో అక్కడికక్కడే మృతి చెందింది. మృతదేహాన్ని పంచనామ నిమిత్తం బనగానపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బనగానపల్లె పోలీసులు తెలిపారు.



మృతి చెందిన మహాలక్ష్మి

# అశోక స్తంభాల స్థాపన జాతి పురోగతికి చిహ్నాం..

**ఆళ్లగడ్డలో శిలాకృతి ప్రాజెక్టు ద్వారా అశోక స్తంభం తయారీ లాభనష్టాల ఆలోచన లేకుండా పనిచేస్తున్నాం : ప్రముఖ శిల్పి దురుగడ్డ హరిప్రసాద్ ఆచారి**

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** అశోక స్థూపం స్థాపన మన జాతి పురోగతికి చిహ్నామని ప్రముఖ శిల్పి, శిలా కృతి శిల్పుల ప్రాజెక్టు వ్యవస్థాపకులు, జాతీయ అవార్డు గ్రహీత దురుగడ్డ హరి ప్రసాద్ ఆచారి పేర్కొన్నారు. ఆళ్లగడ్డ పట్టణం లోని శిలా కృతి స్టూడియో ప్రాంగణంలో బుధవారం అశోక స్తంభం ప్రాజెక్టు నూతన ఆవిష్కరణ కార్యక్రమం లో ఆయన పాల్గొని అశోక స్తంభ ప్రాజెక్టును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అశోకుని సింహస్తంభంతో కూడిన ఈ కళాఖండాలు దేశ చరిత్ర సంస్కృతి, వారసత్వం యొక్క చిహ్నాలని తెలిపారు. దీనిని ప్రతి ఒక్కరూ ఆదరించి ప్రోత్సహించాలని హరి ప్రసాద్ ఆచారి పిలుపునిచ్చారు. క్రీస్తు శకం 3 వ శతాబ్దంలోనే అశోక స్తంభాన్ని నాటి అశోక చక్రవర్తి



స్థాపించడం జరిగిందన్నారు. అశోక స్తంభం మన జాతి చిహ్నాంగా గుర్తించడం జరిగిందని అన్నారు. అశోక స్థూపాల ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆయన సూచించారు.ప్రతి కార్యాలయం వద్ద మన వారసత్వానికి చిహ్నామైన అశోక స్తంభం ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు.ఈ ప్రాజెక్టు కలను నెరవేర్చుకునేందుకు తాము గత దశాబ్ద కాలంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇంత కాలానికి అశోక స్తంభాన్ని అందరి కన్నా గొప్పగా తీర్చిదిద్దడం జరిగిందని హరిప్రసాద్ వివరించారు. ఆళ్లగడ్డ శిల్పిగా తాము ఈ స్థూపాన్ని స్థానికంగా ఏర్పాటు చేసేందుకు ఎవరైనా ముందుకు వస్తే కేవలం సగం ధరకే (50%) ఈ స్థూపాన్ని తమ ప్రాజెక్టు ద్వారా వారికి అందించేందుకు సిద్ధంగా ఉన్నామని శిల్పి హరి ప్రసాద్ ప్రకటించారు. లాభనష్టాల గురించి ఆలోచించకుండా పనిచేస్తున్నామన్నారు.ఇన్నర్ వీల్ క్లబ్ ప్రెసిడెంట్ జి. ఉషారాణి మాట్లాడుతూ శిలాకృతి సంస్థ వ్యవస్థాపకులు దురుగడ్డ హరి ప్రసాద్ ఆహ్వానం మేరకు ఈరోజు తాము ఇక్కడికి రావడం జరిగిందని ఆళ్లగడ్డ పట్టణంలో ఇంతటి గొప్ప ప్రాజెక్టు ఏర్పాటు జరగడం నిజంగా ఆళ్లగడ్డ కే ఎంతో గర్వ కారణం అని ఉషారాణి ప్రశంసించారు. అంతర్జాతీయ స్థాయిలో ఆళ్లగడ్డ శిల్పాలకు నేడు గుర్తింపు రావడం జరిగిందని దేశ విదేశాలలో మన శిల్పులు తయారు చేసిన దేవతామూర్తులు పూజలు అందుకుంటున్నాయని ఆమె కొనియాడారు. శ్రీ శారద శిల్పకళా మందిరం వ్యవస్థాపకులు దురుగడ్డ రవీంద్రాచారి మాట్లాడుతూ తమ సోదరుడు హరిప్రసాద్ నాగార్జునసాగర్ పని కోసం విశాఖపట్నం నుండి ఆళ్లగడ్డకు వచ్చి ఇక్కడ స్థిర నివాసం ఏర్పరచుకొని మామూలు శిల్పకళలకు భిన్నంగా శిలా కృతి శిల్పకళా ప్రాజెక్టును ఇక్కడ స్థాపించడం జరిగిందని ఈ రోజు ఎంతో సుదినం అని,అశోక స్థూపం ఆవిష్కరణ ద్వారా ఆళ్లగడ్డ శిల్పకళా ఖ్యాతి మరింత పెరుగుతుందని శిల్పి రవీంద్రాచారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డైరెక్టర్, ప్రభుత్వ డిగ్రీ కళాశాలవైస్ ప్రిన్సిపాల్ వైస్ ప్రిన్సిపాల్ గంగన్న, అవోపా నాయకులు వెంకటసుబ్బయ్య, ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు పద్మ, అనసూయ, దుర్గడ్డ అనురాధ, శ్రీ కాళికామాత ఆలయ కమిటీ సభ్యురాలు దురుగడ్డ సావిత్రమ్మ, శిలా కృతి స్టూడియో ఇన్చార్జి మాధవ్, కృష్ణమా చార్యులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



# అభివృద్ధికి అడుగులు నేర్పిన మా తండ్రి బాటలోనే పయనిస్తా

- ఎమ్మిగనూరుని పద్మశ్రీ మాచాని సోమప్ప తర్వాత బీవీ మోహన్ రెడ్డి అభివృద్ధి చేశారు
- 30 పడకలున్న ఆసుపత్రిని మేం 100 పడకలకు చేర్చాం
- క్రిటికల్ కేర్‌తో పాటు గుండె వైద్యులను అందుబాటులోకి తెస్తా
- బైపాస్ ఔటర్ రింగ్ రోడ్డు ఏర్పాటుకు కేంద్రానికి ప్రతిపాదన : ఎమ్మెల్యే బీవీ
- వంద పడకల ఆసుపత్రి నూతన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బీవీ

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** పద్మశ్రీ మాచాని సోమప్ప తర్వాత ఎమ్మిగనూరును అభివృద్ధి చేసింది ఒక్క నా తండ్రి మాజీ మంత్రి బీవీ మోహన్ రెడ్డి మాత్రమే.. ఆయన తనయుడిగా అభివృద్ధికి అడుగులు నేర్పిన మా తండ్రి బాటలోనే పయనిస్తా' అని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వరరెడ్డి స్పష్టం చేశారు. గురువారం స్థానిక ఎమ్మిగనూరు ప్రభుత్వ వంద పడకల ఆసుపత్రి నూతన భవనాన్ని ఆయన అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ పెద్ద సంకల్పంతో మాచాని సోమప్ప స్థలాలు ఇచ్చారు. ఎమ్మెల్యేగా, మంత్రిగా బీవీ మోహన్ రెడ్డి వాటిని అభివృద్ధి చేసి చూపించారని గుర్తు చేశారు. ఆయన చేసిన అభివృద్ధి ఫలాలు ఎమ్మిగనూరులో నేటికీ కంటికి కనబడుతూనే ఉందన్నారు. ఆనాడు 30 పడకల ఆస్పత్రికి మా తండ్రి పునాది వేస్తే.. నేడు అదే వంద పడకల ఆసుపత్రిగా నా చేతుల మీదుగా ప్రారంభించడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆశీర్వాదంతో నాబార్డ్ నిధులు కింద ఈ ఆసుపత్రి నిర్మాణానికి రూ.13 కోట్లు నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. 2014-19లో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి మంజూరు చేయడం జరిగిందన్నారు. అయితే గత వైసిపి ప్రభుత్వం కేవలం శిలాఫలకం మార్చారే తప్ప, ఆసుపత్రి నిర్మాణం చేపట్టకుండా వైసీపీ కాలయాపన చేసిందని బీవీ విమర్శించారు. ముఖ్యంగా ఈ ఆసుపత్రికి క్రిటికల్ కేర్ అతి త్వరలోనే అందుబాటులోకి తీసుకొచ్చి, పేద ప్రజలకు అత్యవసర వైద్య సేవలను అందించేందుకు వీలు ఉంటుందన్నారు. అంతేకాకుండా గుండె వైద్య నిపుణుల డాక్టర్లను కూడా అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని వెల్లడించారు. సామాన్యులకు నాణ్యమైన వైద్యం అందించడమే కూటమి ప్రభుత్వం ఏకైక లక్ష్యమన్నారు. టెక్స్ టైల్ పార్కును నాంది పలకడం జరిగిందని, ఈ పార్క్ లో పనిచేసిన వారికి దీని విలువ ఏంటో తెలుస్తుందన్నారు. అలాగే కర్నూల్ - మంత్రాలయం వయా ఎమ్మిగనూ రు రైల్వే లైన్ తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నానన్నారు. అలాగే ఎమ్మిగనూరు - కర్నూలు నేషనల్ హైవే నిర్మాణా నికి కృషి చేస్తామన్నారు. అలాగే బైపాస్ ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి సీఎం చంద్రబాబు ఆశీర్వాదంతో కేంద్ర ప్రభుత్వానికి వారం రోజుల్లోనే డీవో లేఖను అందించేందుకు ఢిల్లీకి బయలుదేరుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మిగనూరు అభివృద్ధి గురించి ఇతర ప్రాంతాల వారు గొప్పగా చెప్పుకునే విధంగా చేసి చూపెడతానని బీవీ స్పష్టం చేశారు. ఎమ్మిగనూరు ఆసుపత్రి కాన్పులలో రాష్ట్రంలో మొదటి స్థానం రావడం పట్ల వైద్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ శ్రీనివాసులు, డిప్యూటీ డిఎంహెచ్ఓ సత్యవతి, ఆసుపత్రి సూపర్డెంట్ సుధా, వైద్యులు మల్లికార్జున, బాలాజీ, చిరంజీవి, భార్గవ్, సమీరా, హెచ్ డి సి సభ్యులు వాల్మిక రామకృష్ణ నాయుడు, సురేష్ చౌదరి, అంబేద్కర్, కమిషనర్ గంగిరెడ్డి, వైద్య సిబ్బంది విష్ణు, దొరబాబు, పార్టీ కౌన్సిలర్లు, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



వంద పడకల ఆసుపత్రిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బీవీ




సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జయనాగేశ్వర రెడ్డి

# తాము మాట్లాడింది ఒకటైతే.. వైరల్ అయింది మరొకటి

## ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అఖిల ప్రియ

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** నంద్యాల జిల్లా ఆళ్ళగడ్డలోని శ్రీరామ కళ్యాణ మండపంలో గత 2 రోజుల క్రితం నిర్వహించిన మినీ మహానాడు కార్యక్రమంలో తాము మాట్లాడింది ఒకటి అయితే.. మీడియా అత్యుత్సాహంతో మరో కథనం వైరల్ చేయడం జరిగిందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. బుధవారం స్థానిక కార్యాలయంలో ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తాను పార్టీ అధిష్టానాన్ని చంద్రబాబును, లోకేష్ ను ఉద్దేశించి విమర్శలు చేసినట్లు సోషల్ మీడియా.. తదితర మీడియాలో వక్రీకరించి రాయడం జరిగిందన్నారు. దశాబ్దాలుగా పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారికి పదవులు ఇవ్వండి అని కోరడం జరిగింది తప్ప.. వెనక దారి నుంచి వచ్చిన వారికి పదవులు ఇవ్వద్దు అని మినీ మహానాడులో చెప్పడం మాత్రమే జరిగిందన్నారు. బ్యాక్ డోర్ నుంచి వచ్చిన వారికి పదవులు ఇస్తే వారిని పార్టీ క్యాడర్ ఊర్లోకి కూడా రానివ్వరు అని చెప్పడం జరిగిందన్నారు. ఎప్పటి నుండో పార్టీ కోసం పని చేసిన శిరివెళ్ళ మండల కన్వీనర్ గా ఉన్న శ్రీకాంత్ రెడ్డి కి పదవి ఇవ్వాలని చెప్పడం జరిగిందన్నారు. సాక్షి మీడియా మాత్రం భూమా అంటేనే స్టేట్ వైడ్ గా వార్తలు ఇస్తున్నారన్నారు...మీరు ఎన్ని జన్మలు ఎత్తిన , మీరు ఎన్ని అవాస్తవాలు రాసినా, ఎన్ని చూపించిన , ప్రజలు ఎప్పుడూ మా వైపే ఉన్నారన్నారు. అటు అధిష్టానానికి , ఇటు ప్రజలకు మాపై నమ్మకం ఉందన్నారు. రమీజా అనే ముస్లిం మహిళ పై మీడియా వాళ్ళు ఇష్టమొచ్చినట్టు వార్తలు రాశారన్నారు. ఏఎన్ఆర్ చికెన్ సెంటర్ వాళ్ళు చనిపోయిన కోళ్ల మాంసం ప్రజలకు అమ్ముతు వాళ్ళ ప్రాణాలతో ఆడుకుంటే ఒక ఎమ్మెల్యే గా నేను చూస్తు ఊరుకోమన్నారు. ఈ సందర్భంగా ఏఎన్ఆర్ కోళ్ల గురించి శాంపిల్ ల్యాబ్ ఇచ్చిన సర్టిఫికెట్లు చూపించారు. సోషల్ మీడియాకు, మీడియాకు ఒకటే చెప్తున్న మీరు చూపించే అవాస్తవాల వల్ల ప్రజలకు ఏవైనా ఇబ్బందులు కలిగిస్తే ఆ రెస్పాన్సిబిలిటీ కూడా మీదే అన్నారు. పిచ్చి పుకార్లు , పిచ్చి వార్తలు దాటుకొని ఈ స్థాయికి వచ్చామన్నారు. కడపలో జరగబోయే మహానాడుకు భారీ ఎత్తున ఆళ్ళగడ్డ నియోజకవర్గ నుండి తరలి వెళ్దాం కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని ఎమ్మెల్యే అఖిల ప్రియ పిలుపునిచ్చారు.

# తుంగభద్రకు భారీగా వరద నీరు..

## ఆనందంలో రైతులు



వరదనీటితో కళకళలాడుతున్న తుంగభద్ర నదీ దృశ్యం

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలకు నదులు,వాగులు పొంగి పొర్లుతున్నాయి. అందులో భాగంగా మండలంలో గత రెండు రోజుల నుండి కురిసిన భారీ వర్షాలకు వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. ఎగువ ప్రాంతంలో కురిసిన భారీ వర్షాలకు మండలంలోని తుంగభద్ర నదికి జలకళ వచ్చింది.బుధవారం మండలంలో అత్యధికంగా 13.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయిందని వ్యవసాయాధికారులు తెలిపారు.మండలంలో కురిసిన వర్షాలకు రైతులు ముందస్తు విత్తనాలు సాగుచేస్తున్నారు

# గొడవ కేసులో ఏడుమందికి ఐదేళ్ల జైలు శిక్ష, జరిమాన



**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** నగరంలోని బంగారుపేట రోడ్డు వేసే సమయంలో ఘర్షణకు దిగి పోలీసులను గాయపరిచిన కేసులో ఏడుమంది నింధితులకు కర్నూలు అడిషనల్ అసిస్టెంట్ సెషన్ జడ్జి దివాకర్ బుధవారం ఐదేళ్లు జైలు శిక్ష, రూ.2వేలు జరిమాన విధించారు. వివరాల్లోకి వెళితే 2021లో ప్రభుత్వం ఆనంద్ టాకీస్ వద్ద నుండి కెవిఆర్ కాలేజీ వరకు రోడ్డు వేసేందుకు అక్కడున్న ఇళ్ల స్థలాలు ఖాళీ చేయించే సమయంలో బంగారుపేటకు చెందిన లక్ష్మి, నీలి షికారి బెల్‌కీ, ఎన్ నరసింహులు, నీలి షికారి సుగుణ, ప్రసాద్, నాగమణి, నీలి షికారి బేగిని అనే ఏడుమంది పోలీసులపై దాడి చేశారు. అప్పటి టుటౌన్ సిఐ పార్థసారధిరెడ్డి పలు సెక్షన్‌లపై వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కేసుకు సంబంధించిన అన్ని ఆధారాలను సమగ్ర నివేదికను కోర్టుకు సమర్పించారు. అన్ని కోణాల్లో విచారించిన కర్నూలు అడిషనల్ అసిస్టెంట్ సెషన్ జడ్జి దివాకర్ ఐదేళ్ల జైలు శిక్షణ, ఒక్కొక్కరికి రూ.2వేలు జరిమాన విధించారు.

# ప్రతివారం ప్రభుత్వ పథకాల అమలు పై సమీక్షలు నిర్వహించాలి

- ప్రతినెల పెన్షన్ పంపిణీకి హాజరు కావాలి
- కలెక్టర్ రంజిత్ బాషా



మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్ బాషా



పాల్గొన్న అధికారులు

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** మండల స్పెషల్ అధికారులు వారి బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలని, ప్రతి వారం మండలాలకు వెళ్లి ప్రభుత్వ పథకాల అమలుపై సమీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో మండల స్పెషల్ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూగత రెండు నెలల్లో ఎన్నిరోజులు మండలాలకు వెళ్లారు..తాగునీటి సమస్య ఉందా..పారిశుద్ధ్యం ఎలా ఉంది.. జిఎస్ డబ్ల్యుస్ సర్వీసులు..హౌసింగ్ పరిస్థితి ఏంటి..ఉపాధి హామీ పనులు ఎలా జరుగుతున్నాయి..ఎక్కడైనా పనులు గుర్తించారా అని మండల స్పెషల్ అధికారులను ప్రశ్నించారు. మండల స్పెషల్ అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని ఆదేశించారు. తాగునీరు, పారిశుద్ధ్యం, హౌసింగ్, పాజిటివ్ పర్సెప్షన్, జిఎస్‌డబ్ల్యుఎస్ సర్వీసులు తదితర అంశాలపై తప్పనిసరిగా సమీక్ష చేయాలన్నారు. ఏమైనా ఇంకా పెద్ద సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. తహశీల్దార్, ఎంపిడిఓలతో సమన్వయం చేసుకుంటూ మండలంలో జరుగుతున్న పనులలో పురోగతి తీసుకురావాలని మండల స్పెషల్ అధికారులను ఆదేశించారు. ప్రతి నెలా పెన్షన్ పంపిణీ కార్యక్రమానికి హాజరు కావాలన్నారు. ప్రతివారం మండల స్పెషల్ అధికారులతో సమావేశం నిర్వహించాలని కలెక్టర్ జిల్లా పరిషత్ సిఈఓను ఆదేశించారు. మండల స్పెషల్ అధికారిగా ఉన్నప్పటికీ గత 2నెలల నుండి తనకు కేటాయించిన నందవరం మండలానికి వెళ్లి మండల పురోగతిపై సమీక్ష నిర్వహించలేదని నందవరం మండల స్పెషల్ అధికారి, పరిశ్రమల శాఖ ఇంచార్జ్ జిఎంను సంజాయిషీ ఇవ్వాలని ఆదేశించారు. సమావేశంలో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, జిల్లా పరిషత్ సిఈఓ నాసరరెడ్డి, కమీషనర్ రవీంద్రబాబు, మండల స్పెషల్ అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, పత్తికొండ ఆర్డీఓ భరత్ తదితరులు పాల్గొన్నారు.